గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 319 :: హైదరాబాద్ 21-12-1960 బుధవారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

నానిరకం ఫలితాలు: కాలేజీలకు హెచ్చరిక

హైదరాబాద్, డిసెం20: ఉస్మానియా యూనివర్సిటీలో ఫలితాలు నానిగా ఉండడం కొనసాగే పరిస్థితిలో నానిరకం ఫలితాలకు కారణభూతమైన కాలేజీలకు యూనివర్సిటీ గ్రాంట్ల కమీషన్ నుండి ఆర్థికసహాయము పొందే అర్హత కోల్పోవడము జరుగుతుందని నేడు ఉస్మానియా స్నాతకోపన్యాసమిస్తూ డా॥ పి.వి. దేశముఖ్ హెచ్చరించారు. 16: 1 నిష్పత్తిలో విద్యార్థి-ఉపాధ్యాయ సంపత్తి ఉన్న ఆర్ట్సు- కామర్స్ కళాశాలలోనే బి.ఏ లో 32 శాతము ప్యాసైనందు కాయన విమర్శించారు. ఆర్ట్సు, సైన్సు కాలేజీల్లో దుబారాను, వినియోగము కాకుండా నిధులు పడి ఉండడాన్ని జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

అమెరికన్ నౌక దుర్ఘటన: 16 మంది మృతి

154 గురికి గాయాలు, 75 మిలియన్ డాలర్ల నష్టం

న్యూయార్క్, డిసెంబర్ 20: అమెరికాలోని పెద్దనిమాసి వాహక నౌక (75 వేల టన్నులు) లో జరిగిన అగ్ని ప్రమాదంలో మొత్తం 48 గురు చనిపోయారు. 154 మంది గాయపడ్డారని యీ రాత్రి సమాచారము అందింది. 18 న్నర గంటలు తిప్పలు పడగా యీ ఉదయం మంటలు చల్లారాయట; అయినా ఇంకా నిప్పు ఉన్న చోట్ల నీరు చల్లడం జరుగుతూనే ఉంది. బ్రూక్లిన్ నౌకా స్థావరంలో యీ ప్రమాదం నిన్న జరిగింది. ఈ అగ్ని ప్రమాదంవల్ల 75 మిలియన్ డాలర్లు నష్టమైందనీ నౌకను మరమ్మతు చేయడానికి ఏడాది కాలం పట్టవచ్చునని కూడా తెలుపబడింది.

యూనివర్సిటీలు సర్వస్వతంత్రసంస్థలనడం ఒకమిధ్యమాత్రమే

సహాయం చేయకుండా తప్పుకోడానికే యీ వాదమని శ్రీ జి.ఎస్. రెడ్డి

స్వాతంత్ర్యం పరిపూర్ణంగా అమలు జరుపాలని ఉంటే యూనివర్సిటీల ఆర్థికలోపంలేకుండా చేయలని ఉస్మానియా వైసుఛాన్సెలర్ వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 20

విశ్వవిద్యాలయాలు సర్వస్వతంత్ర సంస్థలంటూ ఒక నినాదం పదే పదే వాకుచ్చుతుంటారుగాని అది ఒక మిధ్యఅనీ, విశ్వవిద్యాలయాలకు ఏదైనా సహాయం చేయాల్సివస్తుందని ఆ నినాదం వాడుతారేగాని నిజంగా వాటిసాయిని గుర్తించిన వాదనీ యీవేళ ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంగా నివేదిక సమర్పిస్తూ వైస్ఛాన్సెలర్ శ్రీ డి.ఎస్. రెడ్డి ప్రస్తావించారు. నిజంగా విశ్వవిద్యాలయాలు సర్వస్వతంత్రమైనవైతే వాటి స్వాతంత్ర్యాన్ని అమలుజరుపడానికి అనువుగా తగినంత ఆర్థిక స్తోమత కల్పించాలి అని ఆయన అన్నారు.

ఈనాడు ఉన్నతవిద్య ఏకొద్దిమంది ధనవంతులకో అందుబాటులో ఉండాల్సిన విషయంకాదు దేశము, సమాజమూ అభివృద్ధిచెందడానికి ప్రతివారికీ అది అందుబాటులో ఉండాలి. అందువల్ల ప్రభుత్వాలు యూనివర్సిటీల ఆర్థికావసరాల్ని తీర్చడం ప్రధానముగా పెట్టుకోవాలని శ్రీ డి.ఎస్. రెడ్డి అన్నారు. యూనివర్సిటీకి ఇచ్చే బ్లాక్‌గ్రాంటు వినియోగాన్ని గురించి ఒకనిపుణుల కమిటీచే అప్పుడప్పుడు తనఖీ చేయించడం అవసరమనీవిజ్ఞాన స్థాయిని, పరిశోధనాశక్తిని పెంపొందిచేవి యూనివర్సిటీలేననీ నవీనసమాజంలో విజ్ఞత, పరిశోధనలే అవశ్యకమనీ వాటివల్లనే యూనివర్సిటీల ప్రాధాన్యం గుర్తింపబడుతుందనీ శ్రీ డి.ఎస్.రెడ్డి అన్నారు.

పెద్ద చెలిస్కోపు కేంద్రం

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన 48 అంగుళాల చెలిస్కోపు ఏర్పాటునకు, గుంజాచా నిర్మాణానికి కృషిసాగుతున్నదనీ యిది జరిగితే యిదే ఆగ్నేయ ఆసియాలో పెద్ద చెలిస్కోపు కేంద్రి మౌతుందనీ శ్రీ డి.ఎస్.రెడ్డి అన్నారు.

టాగూరు ఆడిటోరియం

నిజాం ధర్మనిధి వారు అందజేసిన 5లక్షలనుటాగూరు శతతమజయంత్యుత్సవ సంఘంవారు టాగూరు పేరుతో ఆడిటోరియం నిర్మాణానికై ఉస్మానియా యూనివర్సిటీకి అందజేశారని శ్రీ డి.ఎస్. రెడ్డి తెలిపారు ఉస్మానియాలో టాగూరు పీఠం ఏర్పాటు చేసేందుకు పటా 20 వేలు గ్రాంటు ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతానికి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. వార్షిక టాగూరు స్మారక ఉపన్యాసాల నిర్వహణకై 25 వేల ఖర్చులో ఎక్కువభాగం భరించడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అంగీకరించినట్లాయన పేర్కొన్నారు.

తమిళంలో కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరంనుండి తమిళంలో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సుల్ని ఉస్మానియా యూనివర్సిటీ ప్రారంభిస్తుందనీ వీటికైపటా 10 వేలచొప్పున ఐదేళ్ల పాటు గ్రాంటు ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వం మంజూరు చేసిందనికూడా శ్రీ డి ఎస్. రెడ్డి తెలిపారు.



పశ్చిమ జర్మనీ నుండి వచ్చిన యిద్దరు సభ్యుల సాంస్కృతిక ప్రతినిధి వర్గానికి 18వ తేదీన విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నిర్మల్, బిదరీ వస్తువులు బహూకరించారు.

బెరుబారి మార్పిడికి నిరసనగా హర్తాళ్

కలకత్తాలో ట్రామ్‌లు, బస్‌లు, రిక్షాలు, రైళ్ళ రాక పోకల బంద్: షాపుల మూసివేత

కలకత్తా, డిసెం 20

బెరుబారిని పాకిస్తాన్‌కు మార్పిడి చేయడానికి నిరసనగా వామపక్షాలు, కార్మికసంఘాల పిలుపుపై జరిగిన రాష్ట్రవ్యాపిత హర్తాళ్ ఫలితంగా నేడు నగరంలోని ట్రాన్సుపోర్టు వాహనాలన్నీ నిలిచి పోయినవి.

ట్రాంకార్లు, బస్‌లు, లారీలు, రిక్షాలు యితర పబ్లిక్ మరియు ప్రయివేట్ వాహనాలు గేరేజీల నుండి బయటకు రాలేదు. షాపులు, బజార్లు మూతబడినవి. లోగడ జరిగిన హర్తాళ్ల సందర్భంగా దొడ్డి గుమ్మం వ్యాపారం సాగించిన పాన్ షాపులు కూడా మూసివేయబడినవి.

నేటి తెల్లవారుజాము వరకూ రైళ్ళు నడుస్తూనే ఉన్నవి. 10 గంటలకు సీల్దా స్టేషన్‌లో రైళ్ల ముందు ప్రదర్శకులు కూర్చున్నారు. ఆ తరువాత రైళ్ల రాక పోకలు కొనసాగలేదు. రైలు లైనులో కూర్చున్న వారు శాంతి యుతంగా వ్యవహరించారని పోలీసులన్నారు.

బెరుబారి సరిహద్దు మార్పిడిని వ్యతిరేకించే కమిటీకి చెందిన 18 రాజకీయ, ట్రేడ్ యూనియన్ సంస్థలు గత రాత్రి సమ్మె పిలుపును పునరుద్ఘాటించినవి. సాయంత్రం 4 గంటలకు హర్తాళ్ ముగుస్తుందని కమిటీ ప్రకటించినది.

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్

గ్రాంట్స్ కమీషన్ అధ్యక్షుడుగా జనవరి14నరిపైర్మెంట్

న్యూఢిల్లీ, డిసెం 20

విశ్వవిద్యాలయ గ్రాంట్సుకమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ జనవరి 14 న — 66 సంవత్సరాలు పూర్తికావడంతో — రిపైరౌతారని నేడు లోకసభలో విద్యామంత్రి డా॥ శ్రీమాలి ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఈ విషయమై అటర్నీ - జనరల్ సలహా తీసుకోగా ఆయన కూడ అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

కాంబోడియా-చైనాల ఒప్పందం

పెకింగ్, డిసెం 20

కాంబోడియా చైనాలు మిత్రత్వ మరియు దురాక్రమణ వ్యతిరేకసంధిని చేసుకున్నాయి.

ఈ రెండు దేశాల నాయకుల మధ్య కొన్నాళ్ళ నుండి సాగిన సంప్రదింపులఫలితంగా ఈఒప్పందం సాధ్యమైనది.

ఇంగ్లీషుస్థానేబోధనా భాషగా క్రమేణాహిందీ

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్ట బడుతుందని శ్రీ మాలి

న్యూఢిల్లీ, డిసెం 20

1962 నుండి క్రమేణా ఇంగ్లీషుస్థానే హిందీనిబోధనాభాషచేయాలనే తమ దృక్పథానికి ఢిల్లీ విశ్వ విద్యాలయం కట్టుబడిఉంటుందని కేంద్రవిద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ మాత్రం ఆ నిర్ణయాన్ని అమలు జరపవద్దనీ, అందరితో సంప్రతించి తగు చర్యలు గైకొనాలనీ కోరింది. ఆచర్చలు 1961 ఫిబ్రవరిలో జరుగుతాయి. అయితే తమ వైఖరిలో మార్పులేదని వైస్‌ఛాన్సలర్ తనకు టెలిఫోన్‌లో చెప్పినట్లు డా॥ శ్రీమాలి అన్నారు.

బెరుబారిమార్పిడి బిల్లుల ఆమోదం

లోకసభలో పెద్ద మెజార్టితో

న్యూఢిల్లీ, డిసెం 20

1958లో జరిగిన నెహూ్రనూన్ ఒప్పందం ప్రకారం బెరుబారి మార్పిడికి సంబంధించిన రెండు బిల్లులనూ యీవేళ లోకసభ పెద్దమెజార్టితో ఆమోదించింది.

ఈబిల్లు ఆమోదంవల్ల రాజ్యాంగంలో సవరణజరిగి పశ్చిమబెంగాల్, అస్సాం, పంజాబుల్లోని కొన్ని భారత భూభాగాలు పాకిస్తాన్‌కు బదిలీ అవుతాయి. బిల్లులుఆమోదింపబడినప్పుడు సభవారు హర్షధ్వానాలు చేశారు.

రాజ్యాంగసవరణ బిల్లును రాజ్యాంగంలో సూచించబడినట్లు ప్రత్యేక మెజార్టితో ఆమోదించారు. మొత్తం 506గురిలో ఇద్దరు మినహా అందరూ ఓటుచేశారు.318ఓట్లు అనుకూలముగా 47 ప్రతికూలముగా వచ్చాయి. (రాజ్యాంగ సవరణకై సాధారణ మెజార్టితోపాటు మూడింట రెండువంతుల మెజార్టిఅవసరం) తరువాత స్వాధీనప్రాంతాల తీనీకరణ బిల్లు నోటి ఓటుతో ఆమోదింపబడింది. మొత్తం 387 కాంగ్రెసుసభ్యులకు 325 మంది హాజరయ్యారు.

రెండురోజుల చర్చకు ప్రధాని శ్రీ నెహూ్ర జవాబిస్తూ యీబిల్లులు నిర్హేతుకాలు కావనీ వీటిని మానవతా దృక్పథంతోకూడా ఆలోచించి ప్రతిపాదించాననీ తెలిపారు. అవసరమైన పునరావాస సౌకర్యాలు కాందిశీకులకు లభింపజేస్తామని మళ్ళీ ఆయన ప్రకటించారు. బెరుబారికి బదులు మరికొన్ని ప్రాంతాల్ని తీసుకొమ్మని తాము పాక్ అధ్యక్షుని కోరినా ఆయన వినలేదనీ మాటి మాటికీ ఆయనను అభ్యర్థించడం గౌరవలోపమే కాగలదు కాబట్టి కొంత కష్టంతోనే బాధపడుతూనే యీబిల్లుల్ని ప్రవేశపెట్టానని శ్రీ నెహూ్ర వివరించారు.

ఓటింగ్‌ను రికార్డుచేసే యంత్రం మధ్యలో చెడిపోయినందున యీ ఓటింగ్ నేడు 45నిమిషాలు పట్టింది.

బెంగుళూరుకు సిరిమావోరాక

బెంగుళూర్, డిసెం 20

సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారు నాయకే యీవేళ సాయంత్రము విమానములో ఇక్కడికి చేరింది. ఆమె మూడు రోజులు మైసూరు రాష్ట్రములో ఉంటారు. ఖిడ్డా ప్రాంతములో ఏనుగుల వేటను కూడా ఆమె తిలకిస్తారు.

యీ వాదమని శ్రీ జి.ఎస్. రెడ్డి

స్వాతంత్ర్యం పరిపూర్ణంగా అమలు జరుపాలని ఉంటే యూనివర్సిటీల ఆర్థికలోపంలేకుండా చేయలని ఉస్మానియా వైసుఛాన్సెలర్ వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 20

విశ్వవిద్యాలయాలు సర్వస్వతంత్ర సంస్థలంటూ ఒక నినాదం పదే పదే వాకుచ్చుతుంటారుగాని అది ఒక మిధ్యఅనీ, విశ్వవిద్యాలయాలకు ఏదైనా సహాయం చేయాల్సివస్తుందని ఆ నినాదం వాడుతారేగాని నిజంగా వాటిసాయిని గుర్తించినవాదనీ యీవేళ ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంగా నివేదిక సమర్పిస్తూ వైస్‌ఛాన్సెలర్ శ్రీ డి.ఎస్. రెడ్డి ప్రస్తావించారు. నిజంగా విశ్వవిద్యాలయాలు సర్వస్వతంత్రమైనవైతే వాటి స్వాతంత్ర్యాన్ని అమలుజరుపడానికి అనువుగా తగినంత ఆర్థిక స్తోమత కల్పించాలి అని ఆయన అన్నారు.

ఈనాడు ఉన్నతవిద్య ఏకొద్దిమంది ధనవంతులకో అందుబాటులో ఉండాల్సిన విషయంకాదు దేశము, సమాజమూ అభివృద్ధిచెందడానికి ప్రతివారికీ అది అందుబాటులో ఉండాలి. అందువల్ల ప్రభుత్వాలు యూనివర్సిటీల ఆర్థికావసరాల్ని తీర్చడం ప్రధానముగా పెట్టుకోవాలని శ్రీ డి.ఎస్. రెడ్డి అన్నారు. యూనివర్సిటీకి ఇచ్చే బ్లాక్‌గ్రాంటు వినియోగాన్ని గురించి ఒకనిపుణుల కమిటీచే అప్పుడప్పుడు తనఖీ చేయించడం అవసరమనీవిజ్ఞాన స్థాయిని, పరిశోధనాశక్తిని పెంపొం

6 వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్ని 19 వ తేదీన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ప్రారంభించినప్పుడు క్రీడాకారులు పరిచయం చేయబడుతున్న దృశ్యం.

ఆంధ్ర-రైల్వేసు జట్ల విజయం

బాల్ బ్యాడ్మింటన్ రెండో దినం ఆట వివరాలు

హైదరాబాద్, డిసెం 20

ఇచట వై ఎమ్ సి ఏ లో 6 వ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో రెండవ దినమైన నేడు ఆంధ్ర (నిరుటి విజేతలు) మరియు రైల్వేస్ జట్లు విజయం పొందాయి.

ఉదయపు పోటీలలో ఆంధ్ర-ఢిల్లీపై గెలుపు సాధించినది. రెండు వరుస గేములలో నూ క్రమముగా నాలుగు, రెండు పాయింట్లు సాధించటంలో గట్టి ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వచ్చినది.

హైదరాబాద్ నేడు ఆడిన రెండు పోటీలలోను పశ్చిమబెంగాల్, ఢిల్లీలను ఎక్కువ క్రమ పడకుండానే గెలిచింది

వివరములు ఇట్లున్నవి:

ఆంధ్ర (మల్లయ్య, వేణుగోపాల్, భాస్కర నారాయణ, అప్పారావు, మల్లేశ్వరయ్య) మద్రాసును (జోసెఫ్, సుబ్బయ్య, గోపాల్, వాహబ్, విశ్వనాథన్) 29-25; 29-27 స్కోరుతో గెలిచినది.

హైదరాబాద్ (విచ్చయ్య, అహ్మద్ హుస్సేన్, ఇక్బాల్, వాజిద్, అఫ్సర్) ఢిల్లీని (కామత్, సుందరేశన్, కృష్ణమూర్తి, రామస్వామి, భాస్కర్) 29-11;29 8 పాయింట్లతో గెలిచినది.

రైల్వేస్ (కరీమ్, వెంకటేశ్వరరావు, రాజగోపాల్, ఆర్. విళ్ళు, మణి) మహారాష్ట్రను (సుందరాచారి, వి, ఆర్, బాలసుబ్రహ్మణ్యమ్, నాయర్, నరసింహం) 29 11;29-9 తో గెలిచింది.

మైసూరు (షరీఫ్, రామమూర్తి, వెంకట్రాజు, వి జి. నాయర్, ఎస్, పరదరాజన్) బొంబాయిని (జి.హెచ్. ఎస్. మణి, ఎస్. వైద్యనాథన్, వి. కె. రామన్, సూర్యనారాయణ, గురుమూర్తి) 29-17;29-8 తో గెల్చింది. కేరళ (రామకృష్ణ, సత్తార్, కె పి నాయర్, షరీఫ్, గోపీనాథ్) పశ్చిమ బెంగాల్‌ను (బి ఎస్. ప్రకాశరావు, ప్రకాశ్, రాజారావు, సూర్యనారాయణ, రామ్‌దేవ్) 29 15;29-18 స్కోరుతో గెలిచింది.

స్త్రీల పోటీలు:-

హైదరాబాద్ (నాసిరా, మక్సూల్ హాయి, మాసూమా, మంజుల, జ్యోతి శర్మ) ఆంధ్రను (బి హెచ్. సుసంద, నిర్మల, లలితకుమారి, కమల, ఇందిరా రెడ్డి) 29-14; 29-7 పాయింట్లతో గెలిచింది.

ఉద్యోగకల్పన దృష్ట్యా విద్యా విధానం పునఃవ్యవస్థీకరణ

నేడు అత్యవసరమని కేంద్ర సంఘ సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు దుర్గాబాయ్ ఉద్ఘాటన

హైదరాబాద్, డిసెం 20

కేంద్రసంఘ సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ నేటిఉదయం వివి విద్యాసమితివారి కైలరింగ్ కాశాశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ పురుషులకేగాక స్త్రీలకుకూడ యితోధికంగా ఉద్యోగకల్పన గావించేటట్లు విద్యావిధానాన్ని పునఃవ్యవస్థీకరించాలని కోరారు స్త్రీలకు ఉద్యోగాలు లభిస్తే వారు కుటుంబ సౌఖ్యానికి దోహదంచేయగలరన్నారు.

ప్రజల ఆర్థికపరిస్థితుల సవాలును ఎదుర్కొనకపోతే మొత్తం దేశ ప్లానింగ్ విఫలంకాగలదని ఆమె అన్నారు.

వృత్తి, సాంకేతికవిద్యను బోధించే వివిధసంస్థలకృషిని శ్రీమతి దుర్గాబాయ్ ఆహ్వానించారు. ఆసంస్థలలో కోర్సుల్ని పూర్తిచేసుకొని బయటకు వచ్చినవారికి ఉద్యోగాలుకల్పించడమే ప్రధానసమస్య అన్నారు

పిల్లలలో నిర్బంధ విద్యాపథకం తృతీయప్రణాళికలో అయినా పూర్తవుతుందా? అనే సందేహాన్ని ఆమె వెలిబుచ్చారు.

పాఠశాలలలో టెలిఫోన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఆఫీసుపని, యితర తేలిక మెకానికల్ పని కోర్సులను ప్రవేశపెట్టే పథకాన్ని తమ బోర్డు రూపొందించినదనీ, అటి పాఠశాలలకు 60 శాతం సహాయంచేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదనీ ఆమె అన్నారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ విరాళాలపై ఆధారపడక కేంద్ర విరాళాల్ని పొంది మిగిలినదాన్ని సమకూర్చుకొనాలని ఆమె సలహా యిచ్చారు.

రాజా ధనరాజ్‌గిరిజీ అధ్యక్షత వహిస్తూ శ్రీమతి దేశ్‌ముఖ్ సేవలకు జోహార్లు అర్పించారు. కార్యదర్శి శ్రీ ఆర్ బి మధేకర్ నివేదికను సమర్పించారు. శ్రీధర్ వామన్ నాయక్ వందన సమర్పణం గావించారు. మాజీ హైదరాబాద్ మంత్రులు శ్రీగోపాలరావు ఎక్బోటే, దిగంబర రావుబిందూ ప్రభృతి ప్రముఖ మహారాష్ట్రులు హాజరైనారు.

జనరల్ అసెంబ్లీలో కాంగో సమస్య

ఇండియా- యుగోస్లావ్‌లకు పోటీగా యు. ఎస్. బ్రిటన్ తీర్మానం

న్యూయార్క్, డిసెం 20

కాంగోపై సమితి జనరల్ అసెంబ్లీ చర్చను ప్రారంభించినప్పుడు ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇటలీ- అఫ్గంటీనాలు బలపరచ నిర్ణయించుకున్నవి.

ఇండియా- యుగోస్లావియాలు కాంగోలో రాజకీయఖైదీల సందర్శిని విడుదలచేయాలని సమితిరక్షణలో కాంగో పార్లమెంట్‌ను సమావేశపరచాలని కాంగోలోని బెల్జియం సైనికులు సాంకేతికనిపుణుల ఉపసంహరింపచేయాలని ప్రతిపాదించిన తీర్మానానికి వ్యతిరేకంగా బ్రిటిష్ - అమెరికన్ వర్గాలు మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. వీరితీర్మానం కానవలు కాంగోపార్లమెంటును సమావేశ పరచాలనిమాత్రమేకోరుతున్నది

పాడ్‌నగర్‌లో 50 వేల రూపాయల చోరీ

ఒక కిరాణా దుకాణం నుండి 40వేలు నగదు, 9వేల వరకు ఆభరణాలు మాయం

పాడ్‌నగర్, డిసెం 20

పాడ్‌నగర్‌లోని ఒక కిరాణా దుకాణంలో డిసెంబరు 18-19 తేదీల మధ్యరాత్రిలో చోరీజరిగి ఒకలక్ష రూపాయలు రమారమి విలువగల సరుకు దొంగిలించబడింది. ఈకిరాణా దుకాణం యజమానిపేరు శ్రీఆనందం.

ఈచోరీ సందర్భంగా 40 వేలు నగదు, 8420 విలువగల బంగారు, వెండి ఆభరణాలు పోయాయి. వివరాలు యింకా తెలియరాలేదు.

ఇంతవరకూ అరెస్టులు జరుగలేదు.

ఏమికావాలంటే అది తయారుచేసుకోడానికి వీలైనప్లాస్టిక్

ప్రపంచమంతటిలో తక్కువ ఖరీదు

లండన్, డిసెంబరు 20

మీకు కావలసినదానికి వీలైన యే రూపముగా నైనా రూపొందించడానికి లాయక్‌గాఉండే ప్లాస్టిక్‌ను ఫోర్డ్ లిమిటెడ్ కంపెనీ తయారుచేసింది.

ప్రపంచ మంతటిలో, ఇంత కంటే తక్కువ ఖరీదు ప్లాస్టిక్ లేదు. చాలా తేలికగా ఉంటుంది వంకర వంకరగా వచ్చుకోవచ్చు; గొట్టాలు చేసుకోవచ్చు, పెంకులు చేసుకోవచ్చు. తయారుచేసే వారి నైపుణ్యాన్నిబట్టి ఏమైనా తయారుచేసుకోవచ్చు ఈప్లాస్టిక్‌తో.

అవసరాన్నిబట్టి మామూలు ఇటకలకూ, గోడలకూ, ఇంటికప్పులకూ అతికించవచ్చు. 125 క్రిగిల శతాంశం వేడిలో 4పౌన్ల ఒత్తిడితో మెత్త పడేట్లు చేసి కావలసిన ఆకారంగా రూపొందించుకోవచ్చు. భవనాల నిర్మాణంలో చాల ఉపయోగపడుతుంది. వాణిజ్యావసరాలను దృష్టిలో పెట్టుకొని తయారుచేశారు. "థోమ్‌కాస్టు" అనిదీనిపేరు.

ద్రావకాలు పడితే చెడిపోదు. ఉష్ణోగ్రతకూ అమిత చలికీ పాడైపోదు

భారత సమాజంలోని మార్పును విద్యా వేత్తలు గమనించాలి

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో గ్రాంట్స్ కమీషన్ అధ్యక్షుడు శ్రీ దేశ్‌ముఖ్

హైదరాబాద్, డిసెంబరు 20

విశ్వవిద్యాలయ విద్యకు బాధ్యులైన వారంతా మొత్తము భారత సమాజం మార్పుకు గురవుతున్నదనీ, ప్రజాస్వామ్యము దేశములో వ్రేళ్ళు పాతుకు పోవాలంటే అది జరిగి తీరాలని గమనించాలనీ విశ్వవిద్యాయ గ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తూ ఉద్బోధించారు.

ఈ స్నాతకోత్సవములో 455మంది స్త్రీలతోసహా 2570 మంది పట్టభద్రులకు డిగ్రీలు ప్రదానం చేయబడినవి. విశ్వవిద్యాలయ ఛాన్సలర్ అయిన గవర్నర్ శ్రీఖిరేసేన్ సచార్ స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

భారత విశ్వ విద్యాలయాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రత్యేక పరిస్థితిలో ఉందంటూ శ్రీ దేశ్‌ముఖ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

మంచి సంస్థల అభివృద్ధికే తమ అధీనములోగల ధనాన్ని వినియోగించాలని తృతీయప్రణాళికా కాలములోని కేటాయింపుల విషయమై విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ ఒక విధానాన్ని ఆమోదించిరదని ఆయన వెల్లడించారు.

భారత దేశములోని విశ్వవిద్యాలయాలలో శాస్త్రాధ్యయనము చేసే యువకుల సంఖ్యను 27 లక్షలనుండి 5.2లక్షలకు పెంచాలనే లక్ష్యాన్ని ప్లానింగ్‌కమీషన్ ప్రకటించినదన్నారు. అందువలన ఉన్నగ్రాంటులు 10శాతం ప్రాతిపదికపై ఇవ్వబడుతాయి. అన్ని కళాశాలలకూ యీనిధుల్ని విరజిమ్మడము వ్యర్థమవుతుంది.

శ్రీ దేశ్‌ముఖ్ విశ్వవిద్యాలయ విద్యకు సంబంధించిన అనేకసమస్యల్ని ప్రస్తావించి విశ్వవిద్యాలయ విద్యాలక్ష్యాలలో విజ్ఞానానికధనఒకటన్నారు. విజ్ఞానాన్ని సంపాదించే ప్రతిభను బోధించడము, విశ్వవిద్యాలయ విద్యనుపెంచేయువకుల సామర్థ్యాన్ని పెంపొందించడము, వారి అంతర్గత శక్తి సంపదను పూర్తిగా అభివృద్ధి చేయడము చాల అవసరమన్నారు.

వృత్తి కళాశాలలలోనికి అసమర్థుల్ని నేర్చుకోవడము విషయమై ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు విధానాల్ని జాగ్రత్తగా సమీక్షించాలన్నారు. ఎవిద్యకు, ఏ విద్యార్థి తగినవాడో జాగ్రత్తగా నిర్ణయించాలి. పరీక్షలలో 45 శాతము మార్కులు రానివారిని వృత్తి, సాంకేతిక సంస్థలలో- వారు ఏకులానికి చెందినా - చేర్చుకోరాదన్నారు.

ఎగ్జిబిషన్‌లు వినోదానికే కాదువిజ్ఞానానికి కూడా

వరంగల్లులో ముఖ్యమంత్రివివరణ

వరంగల్, డిసెం 20

ఎగ్జిబిషన్లవల్లవినోదాన్నిసమకూర్చడమే ఆశయం కారాదు; ఎగ్జిబిషన్‌లు ప్రజలకు విజ్ఞానదాయకాలుగా ఉండాలని రాష్ట్రము ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య వరంగల్లులోనాల్గవ వ్యావసాయిక పారిశ్రామికప్రదర్శనపుపోటీలలో గెలిచినవారికి బహుమతులు అందిస్తూ అన్నారు.

ప్రతిజిల్లాలోను యిలాంటి ప్రదర్శనలు జరుగాలనీ విరోధ ప్రదర్శనలవల్ల వచ్చే ఆదాయాన్ని ప్రజోపయోగకర సంస్థలనిర్వహణకు వినియోగించాలనీ కూడా ముఖ్యమంత్రి సూచించారు.

ఎగ్జిబిషన్ కమిటీ అధ్యక్షుడు జిల్లా కలెక్టర్ మోహిన్ బిన్ షబ్బీర్ స్వాగతోపన్యాసమిచ్చారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ బుచ్చయ్య ధన్యవాదాలర్పించారు.

ధ్వనిసహాయంతో దొంగలనుపట్టే సాధనం

లండన్, డిసెంబర్ 20

బీరువాలు, ఇనప్పెట్టెలవంటి వాటి మీద అవక తవకగా వేళ్ళువేసినా, పెడలాగినా గంటమోగించే సాధనాన్ని ఇటీవల లండన్‌లో చూపించారు. దొంగలనుపట్టడానికిగాగా ఉపయోగపడుతుంది. సాధనంలోని ప్రధాన పరికరం ఒక చిన్న పెట్టెలో ఉంటుంది. దానిలోంచి విద్యుచ్ఛక్తి తీగెలను ఇనప్పెట్టె లేదా బీరువా, లేదా గదిలోకి అమర్చుతారు. నలువైపులా ఉండే యీ తీగలూ బయటికి కనిపించవు. భద్రంగా ఉంచవలసిన ప్రదేశం వైశాల్యాన్నిబట్టి ఇటువంటి వాటిని ఎన్నైనా అమర్చవచ్చు. విద్యుత్ మేమేటంలేదు బీరువామీద దొంగలు చెయ్యి వేయగానే పుట్టేధ్వని ఆదొంగలకు వినిపించేదు. విద్యుత్ తరంగాలను ధ్వని తరంగాలుగా మార్చే పరికరం—అక్కడికి దూరంగా గుప్తంగా ఉంటుంది. అక్కడివారికే వినిపిస్తుంది. కప్పులోంచి గదిలో ప్రవేశించినా యీధ్వని పుడుతుంది. అంతశక్తిగల (ట్రాన్సిస్టరైజ్డ్) తీగలను అమర్చుతారు. అగ్నిప్రమాద నివారణ దళాలకు కూడా బాగాఉపయోగపడుతుంది.

నౌకా నిర్మాణ పరిశ్రమ

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక కమీషన్ ఉపసంఘం చర్చలు

రూర్కెలా, డిసెం 20

నిన్ననిక్కడ లోహాలు ఇంజనీరింగుపై ఆసియా దూరప్రాచ్య ఆర్థిక కమీషన్ ఉపసంఘం నాటి సమావేశములో, ఆసియా దూరప్రాచ్య దేశాలలోని యంత్ర పరికరాలు నౌకా నిర్మాణ పరిశ్రమ అభివృద్ధిని గురించి చర్చ జరిగింది. 19 దేశాలకు చెందిన సుమారు 50 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

భారత ప్రతినిధి శ్రీ అడ్మిరల్ లోన్ ప్రసంగిస్తూ, భారతదేశానికి 3000 మైళ్ల నిడివిగల కోస్తా ప్రాంతం ఉన్నందువల్ల. ఈ పరిశ్రమకు యీ దేశంలో చాలా ప్రాముఖ్యం ఉందనీ, 1961-62 నాటికి నౌకా నిర్మాణ శక్తిని 900,000 టన్నులకు పెంచగలమని ఆశిస్తున్నామనీ అన్నారు. జపాను, పాకిస్తాన్‌లు ఈ రంగంలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.

ఫిలిప్పీన్సు ప్రతినిధి తమ దేశం 7000 దీవులతో కూడినదనీ చాలా వరకు నౌకా రవాణాపై తాము ఆధారపడి ఉన్నామనీ, తమ దేశంలో ఈ పరిశ్రమ అభివృద్ధికి ఈ ప్రాంతాలలోని ఇతర దేశాల సహాయ సహకారాలను తాము వాంఛిస్తున్నామని చెప్పారు

ఉపసంఘం ఆమోదం నిమిత్తం నివేదికను తయారు చేయడానికి అధ్యక్షులు ఒక రచనా సంఘాన్ని నియమించారు.

ఇండియన్ మిలిటరీ అకాడెమీ

14వ గ్రాడ్యుయేట్ల తరగతికి అభ్యర్థుల ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 20

1961 జనవరి 16వ తేదీన జెహ్రీ డూలోని భారతీయ మిలిటరీ అకాడెమీలో ప్రారంభం అయే 14వ గ్రాడ్యుయేట్ల తరగతిలో ప్రవేశం నిమిత్తం అభ్యర్థుల నిర్ణయించడానికి వర్షీయుల సెలక్షన్ బోర్డు జరిపిన ఇంటర్వ్యూలలో ఉత్తీర్ణులైన 56 మంది అభ్యర్థుల పేర్లను అర్హతక్రమాను సారం వెల్లడిస్తూ రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసింది.

దళంలో ఉండే ఖాళీలను బట్టి, వైద్య పరీక్షను బట్టి, ఇంకా ఇతర నిబంధనలనుబట్టి, అభ్యర్థులెంతమందిని ఎవరెవర్ని చేర్చుకునేది అంతిమంగా నిర్ణయిస్తారు.

ఇంటర్వ్యూలలో ఉత్తీర్ణులైనట్లు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ఈ క్రింది వారు కూడా ఉన్నారు. చిత్తూరు నారాయణస్వామి సంతానం. వోలేటి కృష్ణారావు, గోగుల రాఘవరావు, మంచాల్ నరసింహారావు.

రుమేనియాకు అధికంగా ఇనుప ఖనిజం

కొత్తఢిల్లీ, డిసెంబర్ 20

ఇనుప ఖనిజాన్ని ఎక్కువ సరఫరా చేయాలని రుమేనియా కోరుతున్నది. భారతదేశము రుమేనియా యొక్క ఈ డిమాండును పూర్తిచేయడానికి ప్రయత్నించగలదు ఐతేరుమేనియాకు గల పరిమిత రేవు సౌకర్యాల దృష్ట్యా ఆదేశం ఏమేరకు ఇనుపఖనిజాన్ని దిగుమతి చేసుకోగలదో చూడవలసిఉన్నది రుమేనియా ప్రతినిధివర్గం ఇనుపఖనిజాన్ని అధికంగా ఎగుమతిచేసుకోనడానికై భారతప్రభుత్వంతో సంప్రదింపుల జరుపనున్నది.

కార్తీక సం॥ పుష్య శు॥ తదియ ఉ 6-31 చవితి రా 2-27 శ్రవణం రా 12-12 ఉ శే వ 7-39 వరకు రా వ 8-53 మొ: 5-21 వరకు (శాలివాహన శకము: 30-9-1882) 1960 డిసెంబరు 21 బుధవారము

"పగయుం గల్గెనేని పాయునె గూఢమై ప్రమాదనగ్ని యున్న మాడ్కినుండుం గాన నమ్మి బేల కాలాంతరంబున నైనఁజెడును సందియంబు వలదు."

—భారతము (శాంతి)

గోలకొండ

ఫోన్. నెం 35280

1960 డిసెంబర్ 21 బుధవారము.

కాంగో, లావోస్ సమస్యలు

ప్రపంచ సంస్థ ఐన ఐక్యరాజ్య సమితిలో పూర్వంకన్నా ఇప్పుడు ఆఫ్రికా, ఆసియా రాజ్యాల సంఖ్యా బలం గణనీయంగా పెరిగినా వీని ప్రాబల్యం ప్రపంచ రాజకీయాలకు రూపురేఖలు దిద్దడంలో అంతగా కాన్పించడం లేదు. తగు రీతిగా అభివృద్ధిని పూరించుకొనడానికై ఇవి అగ్రరాజ్యాలలో ఏ కూటమికి చెందకుండా ఉండాలన్న తటస్థ విధానంతోపాటు మూడవ కూటమిగా ఏర్పడాలన్న అభిప్రాయం తగు ప్రాచుర్యాన్ని సంపాదించుకొంటున్నది.

ఈ రాజ్యాలు యెంత జాగ్రత్తగా మెలగదలుస్తున్నా వీనిలో కొన్నయినా అగ్రరాజ్యముల ప్రచ్ఛన్న యుద్ధానికి ఇంధనముగా పరిణమించక తప్పడములేదు. నేడు కాంగో, లావోస్‌లందు వాస్తవంగా ఇట్టి పరిస్థితే ఏర్పడింది. ప్రపంచ సంస్థ ఐన ఐక్యరాజ్య సమితిగూడా యీ సమస్యల పరిష్కారానికి సమర్థంగా పని చేసే స్థితిలో లేదు.

అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలను ఆకర్షించడానికై వాని అభివృద్ధిపేర వివిధ రీతుల సహాయపడుతున్నాయి. ఇట్టి సహాయము యివి అభివృద్ధిని పూరించుకొనడానికి దోహదకరమవుతున్నా కొన్ని కొత్త చిక్కులు ఏర్పడుతున్నమాట వాస్తవము. ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు ఆర్థికంగా, సాంకేతికముగా తగినంత బలాన్ని పూరించుకొంటేనే అవి సమర్థంగా ప్రపంచ వ్యవహారాలలో తమ పాత్రను నిర్వహించడానికి వీలుంటుంది. అట్టి స్థితి ఏర్పడనంతవరకు యివి తృతీయ కూటమిని ఏర్పరచలేవు.

అధికారప్రాబల్య విస్తరణకై ప్రస్తుతం అగ్రరాజ్యాలు కొనసాగించే ప్రచ్ఛన్న యుద్ధంవల్ల అభివృద్ధి లోపదేశాలకు లాభము చేకూరుతున్నదని, ఈ రాజ్యాలకు అవి పోటీ పడి అతిరసమైన షర్తులలో సహాయాన్ని చేస్తున్నాయన్న వాదన ఒక మేరకు సరైనదే కావచ్చు. ఇందువల్ల ఆయా కూటముల ప్రాబల్యంగూడా యీ రాజ్యాలపై పెరుగుతున్నది. ఈ రాజ్యాలలోని తమ అనుకూల ప్రభుత్వాలకు ఒక కూటమి మద్దతు యిస్తే, రెండవ కూటమి వాని ప్రత్యర్థులకు తోడ్పడటం జరుగుతున్నది. ఏ దేశంలో ఎట్టి పరిణామం ఏర్పడినా ఈవిధంగా అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధములో అది భాగస్వామి కాకతప్పడంలేదు.

కొన్ని నెలల క్రితమే బెల్జియం వలస పాలన నుండి విముక్తి పొందిన దేశం కాంగో. అక్కడ ఏర్పడిన పరిణామాలు అంతా ఎరిగినవే. కాంగో అధ్యక్షుడు కసావుబును అవాంతరముగా వచ్చిపడిన సైనిక నాయకుడు కల్నల్ మొబుటును. పాశ్చాత్య రాజ్యాలు బలపరుస్తున్నాయి. చట్టబద్ధంగా ఎన్నిక అయిన ప్రధాని లుముంబా అరెస్టు చేయబడి ఆతను, ఆతని అనుయాయులు చిత్రహింసలకు గురి చేయబడుతున్నారు. వీరిని అందరిని విడిపింపజేయడం, సమితి ఆధ్వర్యంలో ఆ దేశ పార్లమెంటును సమావేశపరిపించి శాంతి భద్రతల పునరుద్ధరణకు తోడ్పడటము సమితి కర్తవ్యము. కాంగోలో చిచ్చు రగలటానికి కారణమైన బెల్జియం సైనికులు, సాంకేతిక నిపుణులు, సలహాదార్లు ఉపసంహరింపబడాలి.

కాంగో ప్రజలు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలలో అధిక భాగం కాంక్షిస్తున్నదానికి వ్యతిరేకంగా అక్కడి వ్యవహారములు నడుస్తున్నాయి. సమితి కాంగోలో జోక్యం కలిగించుకొనిగూడా పరిస్థితుల చక్కబెట్ట లేక, ప్రేక్షకునిగా చూస్తూ ఊరకుండవలసివస్తున్నది. పాశ్చాత్య రాజ్యాలు బెల్జియమును, దాని అనుకూలురయిన కసావుబు, కల్నల్ మొబుటుల బలపరుస్తుంటే, బాధిత వర్గాలను రెండవ కూటమి బలపరుస్తున్నది ఈవిధంగా ఆఫ్రికాలో అరనిమంటగా కాంగోతయారయింది.

ఇండో-చైనా రాజ్యమగు లావోస్‌లో కొంతకాలం క్రితం సైనిక తిరుగుబాటును జరిపి అధికారాన్ని చేజిక్కించుకొన్న క్యాప్టెన్ కాంగ్‌లీని అక్కడి వామపక్షమగు పథెట్ లావో పార్టీని ఒక అగ్రరాజ్య కూటమి బలపరుస్తే రెండవ కూటమి ప్రత్యర్థి పక్షాన్ని బలపరుస్తున్నది. యు. ఎస్. దాని మిత్రదేశాలగు థాయిలాండ్ దక్షిణ వియత్‌నామ్‌లు లావోస్ రాజధానిని ఆక్రమించుకొన్న నోసవాన్‌ను బలపరుస్తున్నాయి. ఈ విధంగా ఆగ్నేయ ఆసియాలో గూడా లావోస్ ఆరనిచిచ్చుగా తయారయింది రెండు కొండలు ఢీకొంటే మధ్యనఉన్న బక్క చిక్కినవాడు నలుసులా నలిగిపోయినట్టు అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధానికి ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ఇంధనాలుగా తయారవక తప్పడంలేదు

సమితి వ్యవస్థలో మౌలికమైన మార్పులను తీసుకొనివచ్చి ఆఫ్రికా, ఆసియా రాజ్యాలకు తగు స్థానాన్ని ఇచ్చిననే ఆ ప్రపంచ సంస్థ సమర్థవంతంగా పనిచేయడానికి, ప్రపంచ శాంతి పరిపోషణకు దోహదమివ్వడానికి అవకాశమేర్పడగలదు. లేనిచో ఈ రాజ్యాలకు ఐక్యరాజ్య సమితిలోగల విశ్వాసం సన్నగిల్లగలదు. లావోస్, కాంగోలలో నేడు ఏర్పడిన పరిస్థితులు పీడిత మానవాళికి కనువిప్పుఅయి ఆఫ్రికా-ఆసియా రాజ్యాలలో ఐక్యత పెంపొందవలెను. ఇదే నేటి ప్రధాన ఆవశ్యకత.

అంతర్జాతీయ పరిస్థితిపై రాజ్యసభచర్చ

కాంగో-లావోస్ పరిణామాలపై ప్రధాని నెహ్రూ సమీక్ష

కొత్తఢిల్లీ, డిసెం 20

కాంగోలోని నేటి పరిస్థితి స్పెయిన్‌లో అంతర్యుద్ధం నాటి పరిస్థితివలె ఉన్నదని అగ్రరాజ్యాలు ఏ పక్షం వైనా పై జోక్యం కలిగించుకునే ప్రమాదం లేకపోలేదని ప్రధానినెహ్రూ నేడు హెచ్చరించారు.

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ విదేశ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ కాంగోలో జోక్యం కలిగించుకోవడానికి ఆఫ్రికన్ కమాండు ఆధ్వర్యంలో స్వతంత్రఆఫ్రికన్ సైనిక దళాన్ని ఏర్పరచాలన్న ప్రతిపాదన గూడా తమకు నచ్చలేదన్నారు.

అల్జీరియాలో ఇంకా దారుణ హింసాకాండ కొనసాగుతుండటాన్ని ప్రస్తావిస్తూ అక్కడ కాంగోలోవలె పరిస్థితి తీవ్రంగా ఉన్నదన్నారు. అగ్రరాజ్యాలు తలచుకొంటే ఇందులోను జోక్యం కలిగించుకోవచ్చును.

ప్రపంచ పరిస్థితే గందరగోళంగా విభేదాలు ఘర్షణలతో కూడుకొని ఉన్నదని వీటివెనుక యుద్ధప్రమాదం తొలగిస్తున్నదని శ్రీ నెహ్రూ వర్ణించారు. లావోస్ పరిస్థితిని పేర్కొంటూ అంతర్జాతీయ కమిషన్‌ను సమావేశపరచడానికి బ్రిటన్ రష్యాలు అంగీకరించినా బ్రిటన్ లావోస్ ప్రభుత్వం యిందుకు ఒప్పుకోవాలంటున్నదని లావోస్‌లో ప్రభుత్వం తమదేనంటే తమదేనని భిన్నవర్గాలు ముందుకు వస్తున్నాయని అన్నారు. తర్వాత నేపాల్‌లో ఇటీవల ఉత్పన్నమయిన పరిణామాల వివరించారు. నేపాల్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ అణచివేయబడినదని తిరిగి ఆదేశం ప్రజాస్వామ్యానికి ఎప్పుడు వెళ్లుతుందో చెప్పలేమని అన్నారు. నేపాల్‌లో పదవీచ్యుతం చేయబడిన కొయిరాపైగల ఆరోపణలు సరిగా లేవన్నారు. ఎంపి

ఇండియా-చైనా సరిహద్దు సమస్యపై నేటికదయమే ఉభయ దేశాల అధికారుల జాయింటురిపోర్టును అందుకున్నామని ఇది 5,0 పుల్ స్కేప్ పేజీలలో ఉన్నదని దీనిని ప్రభుత్వం పరిశీలించగలదని తెలిపారు. గోవా విముక్తం చేయబడనిది మనదేశ స్వాతంత్ర్యం పూర్తికాకపోయినా అది ఎప్పుడు విముక్తంకాగలదో చెప్పలేమని నెహ్రూఅన్నారు.

ఆఫ్రికన్ సహకారఎడారిలో ఫ్రెంచివారు మళ్ళీ మూడవ అణుబాంబును ప్రయోగించి చూడనుండటంపై విచారాన్ని వ్యక్తంచేశారు. వలసల నిర్మూలనగూర్చి ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ఆమోదించడంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పర్వతారోహణలో మహిళలకు శిక్షణ

1961 ఏప్రిల్‌లో తొలి శిక్షణ తరగతులు

న్యూఢిల్లీ, డిసెం 20

1961 ఏప్రిల్-మే నెలలలో స్త్రీలకువర్వతారోహణలో ప్రాథమిక శిక్షణ తరగతులను నిర్వహించాలన్న ప్రతిపాదనను డార్జిలింగ్‌లోని హిమాలయా పర్వతారోహణ విద్యాసంస్థ కార్యనిర్వాహక సమితి ఆమోదించింది. శిక్షణకాలం ఆరువారాలు. భోజన, వసతి ఖర్చులూ, శిక్షణకూ, సాధన సామగ్రులకూ అయ్యే ఖర్చులూ కలిసి మొత్తం యీ తరగతులకు రూ. 420 లు అవసరమవుతుంది

ఆ సంస్థ కార్యనిర్వాహక సమితి సమావేశం ఢిల్లీలో ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షత క్రింద గత వారాంతంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వారిలో బెంగాలు ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ (ఉపాధ్యక్షులు), పాటియాలా మహారాజా, శ్రీ ఎమ్. ఎల్. ఖేతాన్, శ్రీ జి. డి. ఘోస్లా, ప్రొఫెసర్ ఎమ్. ఎస్. థాకర్‌లు వున్నారు.

బొంబాయి హైకోర్టుకు అదనపు జడ్జి

కొత్తఢిల్లీ, డిసెం 20

బొంబాయి సిటీసివిల్ మరియు సెషన్స్‌కోర్టు జడ్జి మహాదేవ్ గోవింద చిటాలెను భారత అధ్యక్షులు బొంబాయి హైకోర్టులో అదనపు న్యాయమూర్తి రెండు సంవత్సరాల కాలానికి నియమించారు.

భారత ప్రమాణీకరణ సంస్థ

వార్షిక నివేదికలోని విశేషాలు

న్యూఢిల్లీ, డిసెం 20

భారత ప్రమాణీకరణ సంస్థ నిర్ణయించి ప్రకటించిన ప్రమాణాలు హెచ్చుడమేగాక అవి విస్తృతపరిధిలో అమలుజరగడం, ప్రభుత్వ పరిశ్రమలు, ప్రయివేటు పరిశ్రమలు ఆ సంస్థ కృషిలో ఇతోధికంగా పాల్గొనడం 1959-60 లో భారత ప్రమాణీకరణ సంస్థ సాధించిన విజయాలలో ముఖ్యమైనవని ఆ సంస్థ వారిక నివేదికలో వెల్లడించబడింది. భారత ప్రమాణీకరణ సంస్థ చిహ్నాల ప్రాముఖ్యాన్ని ఎక్కువమంది గుర్తించారనీ, ముఖ్యంగా రాష్ట్రాలలోని కొనుగోలు సంస్థలు వాటికి ప్రాధాన్యం ఇస్తున్నాయనీ, సమీక్షా సంవత్సరంలో యీ సంస్థ 2.6 కొత్త ప్రమాణాలను జారీ చేసిందనీ, 22 పాతవాటిని సవరించినదని కూడా ఆనివేదికలో తెలియజేశారు. ఈ సంస్థ ద్వితీయ ప్రణాళికా కాలంలో 1960-61 నాటికి 200 ప్రమాణాలను నిర్ణయించడం లక్ష్యంగావున్నదనీ, ఆలక్ష్యం ఒక సంవత్సరం ముందుగానే అధిగమించడం జరిగినదనీ, పరిశ్రమలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కొనుగోలు సంస్థలూ దాదాపు 1173 దాకా యీ ప్రమాణాలను అమలు జరిపాయనీ, క్రిందటేటి సంఖ్య 983 అని పేర్కొన్నారు.

భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణ చిహ్నాలపథకం క్రింద యీ సంవత్సరం అమలులోవున్న లైసెన్సుల సంఖ్య 184. కింద చేటి సంఖ్య 120. ప్రమాణాల తయారీ సాలుకు 500 కు పెంచబడుతుంది. అమలు శాఖ, వాడకంవస్తువుల శాఖ, ప్రయోగ కేంద్రాలశాఖ ఏర్పాటు చేయబడతాయి. మొత్తంవ్యయం రు. 2 76 కోట్లు.

భారతీయ ప్రమాణాలకనుగుణమైన సరుకుల ప్రచారం కోసం స్త్రీల సలహా సంఘం, మెట్రిక్ పద్ధతి కొలతలు, తూనికలశాఖ స్థాపన యీ సంవత్సరంలో సాధించిన మరో రెండు విజయాలు. భారత ప్రమాణీకరణ సంస్థ సభ్యత్వం యీ ఏడు 1948 కు పెరిగింది. కింద చేటి. సంఖ్య 1770. ఈ సంస్థ మొత్తం ఆదాయం రు. 22.1 లక్షలు, ఖర్చు రు. 21.93 లక్షలు.

దేశసేవను పెంపొందించుకొని ప్రజాస్వామ్యాన్ని వర్ధిల్లచేయాలి

స్టేట్ క్రైస్తవ సంఘ నాయకుల అవసర సమావేశంలో శ్రీ ఎస్. నాగప్ప ప్రభృతుల సందేశం

హైద్రాబాద్, డిసెం 20

మెథడిస్టు బాలుర హైస్కూలు ఆవరణంలో జరిగిన స్టేట్ క్రైస్తవ సంఘ నాయకుల అవసర సమావేశం శ్రీ ఎస్. నాగప్ప (మాజీ ఎం. పి.) గారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రప్రదేశ సాంఘిక సేవా సమితి కార్యదర్శి శ్రీ జి. కృపాలిసింగారు యీ సమావేశాన్ని ప్రారంభించుచూ ఇలా అన్నారు:

నేడు క్రైస్తవులుగానున్నవారిలో నూటికి 95 గురు హిందూమతంలోని ఆది ఆంధ్ర సంఘంలోని వారే. హిందూ మతోన్మాదుల సాంఘిక బహిష్కరణల నుండి తట్టుకొనలేక వారు క్రైస్తవ మతాన్ని స్వీకరించవలసి రావటం, క్రైస్తవ మిషనరీల సహాయ, సానుభూతుల మూలముగా విద్య, విజ్ఞాన సంపత్తుల నార్జించుకొనుచు యిటీవల గత సుమారు నూరు సంవత్సరాలుగా కొంతవరకు తేరుకొని, కోలుకోగలిగినారనుట అతిశయోక్తి కానేరదు. అయితే మెజారిటీ ప్రజలు నేటికిన్ని ఆర్థిక చిక్కుల ననుభవించుచునే యున్నారు. మతానికి క్రైస్తవులైనారేగాని, కులానికి వారు తోడిమాల మాదిగలవలెనే లెక్కించబడుచున్నారు. ఇందలి నగ్న సత్యాన్ని వారు ఎరిగి యుండియు తమ మత సిద్ధాంతాలకు అంతరాయం కలుగకుండు నిమిత్తం సాంఘిక,ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరంగా నుండుటవలన వారికి న్యాయంగా సంక్రమించవలసిన హక్కులకు సహా అంతరాయములు కలగుటయు, తద్వారా అనేకమైన అగచాట్లకు గురికావలసి రావడం జరుగుతూవుంది. విజ్ఞానవంతులైన క్రైస్తవ సోదరులు తమ సంఘ ఘటికి జరుగుచున్న రాజకీయ అన్యాయాలను గుర్తించి అప్రమత్తతతో తమ వెనుకనున్న లక్షలాది పేద క్రైస్తవ సోదరుల అభ్యున్నతికి ఎక్కుడు కృషి చేయాలని హెచ్చరించారు.

శ్రీ నాగప్పగారు తన అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు:— ఆంధ్రప్రదేశ్‌లో నేడు వివిధ మిషనుల పేరు మీద సుమారు 30 లక్షల మంది క్రైస్తవులున్నారు. వారిలో నూటికి 47 గురు విద్యావంతులు అందు నూటికి 18 గురు పట్టభద్రులు, లా, ఇంజనీరు, డాక్టర్లుగా డిగ్రీలు పొందిన వారున్నారు. ఇంత విజ్ఞాన సంపద వుండి కూడా క్రైస్తవులు నేటి రాజకీయ రంగంలో లేకపోవడం కడుంగడు శోచనీయం కాగలదు. యీ దేశం యొక్క దురదృష్టం కూడా. విజ్ఞానవంతులైన యీ క్రైస్తవ సోదరులు అధికారాలను హస్తగతం చేసికోవడం ఎంతో సులభం. నూటికి 3 గురు కూడా లేని బ్రాహ్మణ సోదరులు, తమ విజ్ఞాన ఫలితంగా యుగయుగాలనుండి యీ దేశాన్ని పాలించగలుగుచున్నారు. క్షత్రియుల పాలనలోనేమి, మొగలుల పాలనలోనేమి, ఆంగ్లేయుల పాలనలోనేమి, కాంగ్రెసు పాలనలోనేమి, తుదకు బీదల రాజ్యం కొరకు దొక్కులు చించుకొనుచున్న కమ్యూనిస్టుల పాలనములోనికి వచ్చిన కేరళలో కూడా బ్రాహ్మణుడు ముఖ్యమంత్రి అయినాడు. దీనికంతకు కారణమేమి? విజ్ఞానము, ఐక్యత, సహనము, ఒకరి యెడల మరొకరికి గౌరవముతప్ప వేరుకాదు. అయితే నూటికి 47 గురు విద్యావంతులైన క్రైస్తవులు ఎందుకు అధికారాలను హస్తగతం చేసికొనలేకపోవుచున్నారు? వీరిలో ప్రబలిన అనైక్యత, బహునాయకత్వం, ఒకరి నొకరు ఓర్వలేకపోవుట, ఒక మార్గాన్న నడువగలిగిన నాయకుడు లేకపోవుట, చర్చి, స్కూలు బోర్డింగు వ్యవహారాలుతప్ప ప్రపంచంతో సంబంధం పెట్టుకొనకపోవుట ముఖ్యకారణాలగుచున్నవి. నేడు యూనివర్సిటీలలోను, కాలేజీలలోను ఎకనామిక్సు, పాలిటిక్సు బోధించు ప్రొఫెసర్లు, లెక్చరర్లు వీరిలో చాలామంది వున్నారు. అయితే వాటిని ఆచరణంలో పెట్టుట వీరికి అగమ్యగోచరంగా వుంది. రాజకీయ చైతన్యం కలిగి క్రైస్తవులనందరిని ఒక త్రాటిపై నడువ గలిగిన నాయకుడు వీరికి లేడు. అలాంటివాడెవడైనా ముందుకు రాగలిగి ఉత్సాహముతో పనిచేయ యత్నించినపుడు వానికి ఎన్ని రకములైన ఆటంకములైనను కలిగించకమానరు.

ఈ కారణములచేత క్రైస్తవులు నేడు ఆంధ్రప్రదేశ్‌లో 31 లక్షల జనాభా వుండి కూడా అసెంబ్లీలోగాని, మంత్రిమండలిలోగాని ఒక ప్రతినిధినైనను పంపించుకొనలేకపోయినారు. హరిజన నాయకులు రిజర్వేషన్‌ల కొరకు తీవ్రంగా పోరాడిన రోజులలో యీ క్రైస్తవ సోదరులు తమకు రిజర్వేషన్‌లు అక్కర్లేదనిబాహాటంగా వెలుగెత్తి ప్రపంచానికి చాటారు.

ఇక్కడిరాజ్యాంగమునది ప్రజాస్వామ్యం. విజ్ఞానవంతులైన వారు తప్ప యీ రాజ్యాన్ని ఎవరేలుదురు? అని కొట్టిన ప్రగల్భాలకు కథ అడ్డం తిరిగింది. పూర్వం యీ క్రైస్తవులకు ప్రతి అసెంబ్లీలోను, మంత్రివర్గంలోను ప్రాతినిధ్యం యివ్వబడేది. అయితే మన క్రొత్త రాజ్యాంగ విధానం అమలులోనికి వచ్చిన తర్వాత వారికి క్రొత్త అధికారాలు రాకపోగా పూర్వం వుండినవి కూడా ఊడిపోయినవి. యావత్ భారత దేశాన్ని గాలించినా యీనాడు క్రైస్తవు డొక్కడైనను మచ్చుకైనను కానరాడు. కావున క్రైస్తవ సోదరులు యిప్పటికైనను కనువిప్పుగలిగి, తమ హక్కులను రాబట్టుకొనుటయేగాక, కష్టజీవుల కుటుంబమునుండి వచ్చిన తాము, కష్టజీవుల రాజ్యస్థాపనకుకృషి చేయుట ఎంతేని అవసరము. యీ యావత్తు కూలీ ప్రజానీకానికి భుక్తి, తద్వారా ముక్తిని యేర్పరచి నిజమైన ప్రజాస్వామ్యాన్ని స్థాపించుటకు తమవిజ్ఞాన సంపదను వినియోగించాలన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: క్రైస్తవులు దేశాన్ని పాలించుట చాలా సులభము. యేలినన కూలి కుటుంబాల నుండి వుద్భవించినవారు, అందులో విజ్ఞాన వంతులు, వివిధ రంగాలలో ఆరితేరిన ప్రవీణులున్నారు. పల్లెటూళ్ల నుండి పట్టణాలవరకు చక్కగా అల్లబడిన సంఘాలున్నవి. పత్రికల మూలంగాను, కరపత్రముల మూలముగా తమ ఆశయాలను వెలిబుచ్చుటకు విద్యావంతులున్నారు. దైవసేవకు, సంఘసేవకు నిస్వార్థంగా తమ్ము తాము అర్పించుకొన్న త్యాగధనులున్నారు. కనుక వీరందరు క్రీస్తు భగవానుడుపుట్టిన శుభదినమున భగవత్ ప్రార్థనలతోపాటు తమ సంఘ భవిష్యత్‌ను కూడ తీర్చిదిద్దుకొనుటకు ఆలోచించాలి. యీ కార్యసాధనలో క్రీస్తుభగవానుడు వీరందరిని పరియైన మార్గాన నడువగలడనియు, వారి వలన దేశమునకు, ప్రపంచమునకు శుభము కలిగి ప్రపంచమంతయు శాంతితో వర్ధిల్లగలుగుటకు క్రీస్తు భగవానుడు ఆశీర్వదించుగాకయని ప్రార్థించుచూ, క్రిస్‌మస్ శుభములు మానవకోటికి అందుగాకయని హెచ్చరించుచూ మాట్లాడారు.

శ్రీ కె. వి మోజస్ మెథడిస్టు చర్చి కన్వెన్షన్‌సభలో కార్యదర్శి శ్రీ ఎస్. జార్జి మెథడిస్టు చర్చి మన సంఘాధ్యక్షులు శ్రీ పి. ఎస్. బజార్ కార్యక్రమాల బోర్డు కార్యదర్శి, శ్రీ బి. సామ్సన్ తెలుగు బాప్టిస్టు సంఘ కార్యదర్శి, శ్రీ యాలివాడపల్లి ఆంధ్రనిమ్న జాతులసమాఖ్య అధ్యక్షులు, శ్రీ హేమకుమార్ ప. గో. జిల్లా సాంఘిక సేవా సమితి కార్యదర్శిగారు క్రైస్తవ సోదరుల విజ్ఞానసంపదను గురించి మాట్లాడారు.

రాష్ట్రంలో గర్భనిరోధ పరికరాల ఉత్పత్తికి ఫ్యాక్టరీలు

నెలకొల్పగోరే ప్రయివేటు సంస్థలకు తగు ఆర్థిక సహాయంచేయ ప్రభుత్వ నిర్ణయం: ప్రజలకు ఉచితంగా పరికరాల సరఫరా

హైద్రాబాద్, డిసెం 20

రాష్ట్రంలో గర్భ నిరోధక పరికరాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలను నెలకొల్పే ప్రయివేటు సంస్థలకు అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినదని ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడ విలేఖర్లకు చెప్పారు.

ప్రభుత్వం కూడ ఆ ఫ్యాక్టరీల్లో 30 శాతం షేర్లను కలిగి ఉండవచ్చునన్నారు. ప్రతి ఫ్యాక్టరీకి 10 నుండి 15 లక్షల ఖర్చు కాగలదన్నారు.

ఆ ఫ్యాక్టరీలు వివిధ గర్భనిరోధక పరికరాల్ని తయారుచేస్తాయి. ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీలు తయారు చేసిన మొత్తం వస్తువుల్ని కొని ఉచితంగా ప్రజలకు పంపిణీ చేస్తుంది.

రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళిక కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి రు. 1.8 కోట్లను కేటాయించినదని శ్రీ రాజు అన్నారు. ద్వితీయ ప్రణాళికలో యీ కార్యక్రమానికి రు. 12.5 లక్షలే కేటాయించ బడింది.

ముందుగా పశ్చిమగోదావరి,తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలతో ప్రారంభించి విస్తృతంగా గర్భ నిరోధ పరికరాల పంపిణీ జరుగుతుందని ఆయన న్నారు. ఆ జిల్లాలలో చదరపు మైలుకు 600కు పైగా జనాభా ఉండటమే ముందు ఆ జిల్లాల్ని ఎన్నుకోడానికి కారణ మన్నారు. జనాభా అభివృద్ధిని పరిమితం చేయ వలసిన అవసరాన్ని ప్రజలు గుర్తించేటట్లు ప్రచారం చేయబడు తుంది.

కుటుంబ జీవన విద్యను తృతీయ ప్రణాళికా కాలంలో కళాశాల ప్రణాళికలో చేర్చాలని కూడ సంకల్పించబడినట్లు ఆయన వెల్లడించారు.

.....

దక్షిణ రాష్ట్రాల ఆరోగ్య మంత్రుల సమావేశం

జనవరి 16, 17 లలో తిరుపతిలో ఏర్పాటు

హైద్రాబాదు, డిసెం 20

మద్రాసు' మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మంత్రులు రెండు రోజుల సమావేశం జనవరి 16, 17 తేదీలలో తిరుపతిలో జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ పి వి. జి. రాజు నేడు విలేఖర్లకు చెప్పారు.

ఈ రాష్ట్రాలకు సమష్టి వైద్య, ఆరోగ్య కార్యక్రమాన్ని రూపొందించాలనే ఆశయంతో యీ సమావేశం ఏర్పాటు చేయబడుతున్నదన్నారు.

నాల్గు రాష్ట్రాలలోని వైద్య, ఆరోగ్య ఉద్యోగులకు ఒకే విధమైన వేతనాలు, వైద్య విద్యార్థుల మార్పిడి, వైద్య పరిశోధనలు, వైద్యంలో పై చదువుల విషయమై సమష్టి కృషిగురించి కూడ వారు చర్చిస్తారు.

వైద్య, ఆరోగ్య సమస్య పట్ల నాల్గు రాష్ట్రాలూ సమష్టి దృక్పథాన్ని కల్గిఉండటం

మరుగుపడిన మాణిక్యాలు

5

కొటికెలపూడి వీరరాఘవాచార్యుడు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికి గద్వాల సంస్థానాధీశ్వరులిచ్చిన అమూల్య తాళపత్ర గ్రంథములందెన్నియో యముద్రిత గ్రంథములు కలవు. వానిలో "నవీనం ద్రోణపర్వం" ఒకటి. ఇది 88 తాళ పత్రములందున్నది. 88వ తాళపత్రమొక వైపునవ్రాయబడియున్నది. రెండవ పుక్కిన నేమియును లేదు. మొదటి పుక్కిన గ్రంథము ముగింపుగాక మధ్యలో సాగిపోయినట్లున్నది. అనగా ప్రతి వ్రాసినవారెవరో అంతవరకే వ్రాసి తక్కినది వ్రాయక విడిచినట్లున్నది. ఈ ద్రోణ పర్వము ప్రారంభమున అనగా మొదటి కమ్మ ఎడమ భాగము చివరన "ధర్మవరం కరణం రామయ్య తాత చెప్పినది నవీనం ద్రోణ పర్వం" అని కలదు. అగస్త్య భ్రాతవలె ఈ కరణం రామయ్యతాత యెవరాయని చాల కాలము మధన పడితిని రామయ్యకు తాతయని భావించినచో నిది యగస్త్య భ్రాత వంటిదే యగును. అట్లుగాక తాతయను రామయ్య యనుకొన్న బాగుండు ననుకొందును. ఈ రామయ్యగారు ధర్మవరం గ్రామమునందుండు కరణమో లేదా యా గ్రామ కరణమో తెలియదు. మీరుమిక్కిలి ధర్మవరం అనునది యింటిపేరో అంతకన్నను తెలియదు. ఇన్నిటికన్న ముఖ్య సమస్య మరియొకటిగలదు. ఈ ద్రోణ పర్వము రామయ్యతాత చెప్పినదట. చెప్పుట యనగా కవిత్వము చెప్పుటయనియా లేదా పూర్వులు చెప్పినదానిని వినిపించుటయనియా యని కొంత తికమకపడితిని. చివరకు ఈ కరణం రామయ్యతాత కవి గాడనియు కేవలము వాచకుడు అనగా వినిపించినవాడు చెప్పినవాడు అనియే నిర్ణయించుకొంటిని. ఈ ప్రతిలో గ్రంథకర్త పేరెత్తుటను లేకున్నను దీని రచయిత గద్వాల సోమ భూపాలు వాస్థానమునందుండిన కొటికెలపూడి వీరరాఘవాచార్యుడని నాయభిప్రాయము. నేనిట్లభిప్రాయపడుటకు కొన్ని కారణములు గలవు.

కొటికెలపూడి వీరరాఘవకవి రచించిన యధా శ్లోక తాత్పర్య భారతోద్యోగ పర్వమును గద్వాల సంస్థానాధీశ్వరులు శా. శ. 1821 లో ముద్రింపించినారు. ఈ సంస్థానాధీశ్వరుల కిలువేల్పగు పూడూరి చెన్నకేశవస్వామి క్రీగ్రంథమంకితము. స్వామి కంకితముగా రచింపుమని పెదసోమ భూపాలుడు కోరుటచే నిటుల జరిగినది. తిక్కనామాత్యుడు తన భారతమున ప్రతియాశ్వాస ప్రారంభమునందును హరి హరనాథుని సంబోధించి వ్రాసినటులే వీరరాఘవుడును పూడూరి చెన్నకేశవుని ప్రతియాశ్వాసము ప్రారంభమున సంబోధించినాడు. ఇది ముద్రితమైన యుద్యోగ పర్వమును జూచిన వారికి తెలియును. (ఈ నెల "భారతి"లో శ్రీ కేశవరపు వెంకట రామోటిశాస్త్రిగారి కవిని గూర్చియు నుద్యోగ పర్వమును గూర్చియు వ్రాసియున్నారు.) ప్రస్తుతము లభించిన ద్రోణ పర్వముగూడ పూడూరి చెన్నకేశవదేవుని సంబోధించియే ప్రారంభమైనది. మొదటి పద్య మీ రీతిగా నున్నది.

క॥ శ్రీ వరకాన్తుభరత్న, శ్రీ వత్స న్నుత్తిత వక్ష శ్రితజనరక్షా
పావన వనమాలాంచద్గ్రీవా పూడూరి చెన్న కేశవదేవా

తనుకనే కొటికెలపూడి వీరరాఘవ కవియే ఈ ద్రోణ పర్వమునకు గూడ కర్తయని భావించితిని. మరియొక కవి యీద్రోణపర్వమును పూడూరి చెన్నకేశవునకే యంకితముగారచించుంచి యుండరాదాయని సంశయము కలుగవచ్చును. మరియొక కవియైనచో గ్రంథమునకు నవతారికాదులను రచించి యుండును. అందులో తన విషయమును కృతి విషయమును, కృతి స్వామి విషయమును చెప్పియుండును. ఇట్టిదేమియును లేక అనుబంధముగా వచ్చు దానికివలె ఒకే పద్యము సంబుద్ధిగా చెప్పియుండుటచేత నీకృతి కొటికెలపూడి వీరరాఘవ కవిదేయని తేలుచున్నది. ఈ పద్యము తరువాత మరియొక పద్యమిట్లున్నది:

క॥ శ్రీ మత్పారాశర్య కృ । పావహిమ రచితం ద్రోణపర్వ ముభయ భా
షా మార్మిక సూరిజన, స్తోమములుప్పొంగ కాంధ్ర సూక్తి నిపుణతన్॥

ఈ రెండు పద్యముల తరువాత ద్రోణ పర్వమారంభమైనది.

గీ॥ భావము చెలంగ నేనాధిపత్యసుంది
బలము వ్యూహముగా బన్ని ప్రధన కాంక్ష
బలియంగైనట్టి నీతనూ భవులతోన
అమ్మహారథియాచార్యుడపుడు వెడలె" నని

సంజయుడు రణరంగ వార్తలు ధృతరాష్ట్రునకు వినుపించుటతో నిది ప్రారంభమగును. కనుక ద్రోణ పర్వమునకు ముందుండు పర్వములలోనెందో తన రచనోద్యోగాదులు కవి చెప్పుకొన్నవాడగుటచేతనే ఈ గ్రంథమున వాని ప్రసక్తి లేదు. పూర్వ పర్వములకిది యనుబంధమని భావింపవచ్చును.

ఇక నీ కవి కాలమును గూర్చియు, భారత రచనోద్యోగమును గూర్చియు పరిశీలింతము. కీ. శే. నురవరం ప్రతాపరెడ్డిగారు సంపాదించిన "గోలకొండ కవుల సంచిక" (పుటలు 409-410)లో నీ కవి "150 సంవత్సరముల క్రిందట" అనగా పదునెనిమిదవ శతాబ్దము చివర పాదమున నున్నట్లుగా చెప్పబడినది. ఇది పొరపాటు. ఇంతియకాక "కవి వివరములు తెలియవు; గ్రంథము గద్వాల సంస్థానమునందు లభించును" అని కూడ కలదు. రెడ్డిగారీగ్రంథ పీఠికను చూచి యుండినచో కవి కాలమును గూర్చియు కవి విషయమును గూర్చియు సరిగా తెల్పి యుండెడువారే. వారీ గ్రంథమును చూచియుండరు. ఈ భారత రచనమునకు ప్రోత్సహించిన వాడు గద్వాల నేలు సోమ భూపాలుడనియు, ఆతడు బక్కమాంబా పెద్ద విభుల సంతానమనియు, కందనవోలు ప్రాంతముల కేలియకగు వీరారెడ్డి ఆతని భార్య తిమ్మాంబల కూతురు బక్కాంబయనియు ఆమెను పెండ్లియాడి పెద్దారెడ్డి ఇల్లటపల్లుడై రాజ్యాధికారియయ్యెననియు నీ యుద్యోగ పర్వమునలన తెలియుచున్నది. ఈ సోమ భూపాలునకే పెద్ద సోమ భూపాలుడనియు సోమనాథుడనియు పేరులు కలవు. ఈతడే గద్వాల నిర్మాత మరియు మహాశూరుడు. కర్నూలు నవాబునే కాక నిజాం నవాబును కూడ ఓడించినవాడు. ఈతని గూర్చి కథలు గాథలనేకములు తెలంగాణమున ప్రచారమున గలవు. ఈ సోమనాథుడు క్రీ. శ. 1663-1712 సంవత్సరముల మధ్యనుండినవాడని శ్రీ మూలేపు రామారావుగారు కాకతీయ సంచికలో (పుట 262) వ్రాసియున్నారు. శ్రీ నిడుదవోలు మంచేశ్వరరావుగారు గద్వాల చివరసోమ భూపాల విరచిత రతిరహస్యముపీఠికలో కూడ ఇందుమిందుగా నిదే కాలమునుసూచించి యున్నారు. కనుక తదాస్థాన కవియగు వీరరాఘవుడు కూడ పదునేడవ శతాబ్దాంతమున నుండినవాడే యగును.

ఉద్యోగ పర్వమున కవి తన వంశావళిని యిట్లు తెలుపుకొనెను. కాండిల్య గోత్రము కొటికెలపూడి వంశమున సూరకవి జన్మించెను. ఈ సూరకవినుండి వంశావతారమీరీతిగా నున్నది:

సీ॥ వర మొందినవతడేడు తరములాత్మీయ సం
తతి విద్యలు ఫలింపన్ తపము చేత
వా సూన కవియె రాయలదేవు సభ పూజ
దాల్చె నతండు మా తాత తండ్రి
యిభరామ భూవిభు సభ జయశ్రీల జె
లంగె మా తాత శ్రీరంగశాయి
యతనికి ప్రతిబింబమై యట్ల మా తండ్రి
రంగ కవీంద్రుండు ప్రాధిజెందె

భూమి నభినవ తిక్కన సోమయాజు
లనెడు పేరొందినాడ రామాంఘ్రియుగ స
మాశ్రయత వీరరాఘవాహ్వయుడు ప్రతిభ
నొంద యాజుష సాంప్రదాయుండ నేను.

ఈ పద్యము తరువాత భారత రచనోద్యోగ మొక వచనమందీతీరుగా చెప్పబడినది:

"ఉద్యోగ పర్వంబు తెనుంగింప నుద్యోగించితిని. ఇమ్మహాభారతంబునున్ను నన్నయ భట్టారకుండు మూడు పర్వంబులు తెనుగించె. ఆరణ్య పర్వశేషంబు గొంత యజ్ఞవాల్క్యుండు రచించె. విరాట పర్వంబు మొదలు కొని పదేను పర్వంబులు తిక్కన సోమయాజులు నిర్మించిరి. వీరందరు వేద వ్యాసప్రోక్తంబులైన మూలశ్లోకంబు లన్నియు దెగిగించిన బహుగ్రంథ విస్తరంబగు; లిఖింప బఠింప వినందరంబు గాకుండు; లేఖన పఠనాదులు మిగుల గలుగకుండునను తలంపున సపాద శత సహస్ర శ్లోక సంఖ్యాతమైన భారత సంహితయందలి కథాసారాంశంబులు సంగ్రహించి కబ్బంబును రచియించి రేనీ పర్వంబునంగల మూల శ్లోకంబులంగల యర్థంబంతయు నాకు దెలిసినంతయుఁ దెనుంగు కబ్బంబునఁ బ్రసంగింప గడంగితి"-

అటుతరువాత గద్వాల పురవర్ణనము సోమభూపాలుని వంశావతారము, ఆతని దినచర్య, కేశవ స్వామికి ప్రతినిధిగా సోమభూపాలుడు రాజ్యముచేయుట, ఆతని భగవద్భాగవత కైంకర్యము మున్నుగాగల విశేషములు విపులముగా వర్ణింపబడినవి. అటుపై మరల కొన్ని విశేషములు కవిని గూర్చియు, భారత రచనమును గూర్చియు తెల్పునట్టివి కలవు. "అమ్మహాసుభావుని (సోమభూపాలుని) ప్రభావంబును, శ్రీ కేశవస్వామి ప్రభావంబును విని విసికొండ సంస్థానంబుననుండి నేనుఁ గద్వాల పురంబునకు వచ్చి యద్దేవునిన్ దద్దానుండైన యానుకృతో ల్లానుం దగు తెరంగునంబోడగాంచి యా జగత్ప్రభువునకుఁ గొన్నికబ్బంబులు రచియించి వినిపించిన విని యా నృపాగ్రణి నా కవిత్వ నైపుణికి మెచ్చి నీకవిత్వంబు తిక్కనసోమయాజుల కవిత్వంబునకు దీటగు శ్రీ కేశవస్వామి యనుమతి నీకు నూతన తిక్కన సోమయాజులనియెడు పద్దోసంగెద. తిక్కనసోమయాజులు భారతంబంతయు సంగ్రహించి రచించిన వాడగుట నీవు భీష్మపర్వంబునం దద్రచిత శేష (గ్రంథంబు నెల్ల దెనుగించి తత్పూర్వ గ్రంథరబునందే పూరింపవలయు నిట్లని శ్రీ కేశవుండానతిచ్చిన వాడనిన నతని కద్దేవుండు భావికార్యంబులెల్ల దెలుపుచుండెడు పాలుపు మునుపు విన్నవాడనగుటంచేసి తదాజ్ఞ వ్యతిక్రమింపవనోపక భీష్మపర్వంబుగైకొని నాకు దోచినట్ల కొంత పూర్వరచిత శేష(గ్రంథంబు తెనుగించి పూర్వోత్తర (గ్రంథంబుల నడుమనడుప సందర్భించి యందే పూరించిన నభినందించి నీ విస్తారంబునందే నిరంతరంబు నివసింపుమనిన నేనునుఁ గ్రమ్మర దేశంబునకుఁ జని యాప్తజనంబులనుగని పరిజనంబులం గూర్చుకొని మరల వచ్చెదనన నాకు దగిన సత్కారంబాచరించి శ్రీ కేశవదేవుసమక్షమున మరల వచ్చెదనని పలికించి వీడ్కొల్పిన నేనును నిజ దేశంబునకేగి కార్యోపాధి వశంబునం గొన్ని మాసంబులు రాకయున్నమున్ను నేనొనర్చిన మితి యతిక్రమించిన నా నృపతి మద్దేశంబునకు మదీయ భాగినేయుండనిచి పిలిపించిన నేనుఁ దగిన పరిజనంబులో గతిపయ ప్రయాణంబుల వెండియు గద్వాల పురంబు ప్రవేశించి..."-నట్లును సోమ భూపాలు డీకవిని ఆదరించి తనగురువుతో చెప్పి ఆగురువులవారిచే నుద్యోగ పర్వ మాదరచవకై యనుమతి నిప్పించినట్లును కవి చెప్పుకొనెను.

భగవంతుడు కూడ కవికి స్వప్నమున సాక్షాత్కరించి యందులకై ప్రోత్సహించి,

"ఉ॥ కార్యము యుక్తమేనియు నగమ్యము మిక్కిలి వ్యాకరాత్యతా
త్పర్యమటంటి వేని సతతంబు మదీయసభన్ వసించు నా
చార్యులు దెల్పువారది నిజంబుగ సంశయమైనచోట చా
తుర్యము పేర్మి నీకొసగు దోచు మదిన్పరికింప మత్కృపన్"

అని యనుగ్రహించెనట.

పైన పేర్కొనబడిన విషయముల నన్నిటిని సాకల్యముగా పరిశీలించినచో నీ కొటికెలపూడి వీరరాఘవాచార్యులుద్యోగపర్వ మొక్కటి యేగాక భారతమందలి పర్వములు రచించినట్లు తెలియుచున్నది. కనుకనే ఈ ద్రోణపర్వముగూడ నీతడే రచించినట్లు భావింపవలసినది. ప్రకృతములభించిన ద్రోణపర్వము సంపూర్ణము గాలేదు. సంపూర్ణముగా రచింపబడలేదో లేక ప్రతివ్రాసికొన్నవాడు పూర్తిగా వ్రాసికొనలేదో తెలియదు. 66 కమ్మలలోనున్న విషయముకొలదియే. ఆభిమన్యుని చే లక్ష్మణకుమారుడు హతుడగుటయు నటుపైన మరికొన్ని పద్యములుగల వృత్తాంతమువ్రాయ మిందులో గలదు. తిక్కనగారి భారతమున నభిమన్యువధమున్నగువిషయములు ద్వితీయాశ్వాసమున గలవు. కాని యీ నవీన ద్రోణపర్వమునకొక్క యాశ్వాసమైనను పూర్తిగాలేదు. సంస్కృత మూలముతోబోల్చినచో నీరహస్యము బయటపడగలదు. ఒక్క యాశ్వాసమైనను పూర్తిగా ఉన్నచో నాశ్వాసాంత గద్యము వలన పెక్కుసమస్యలు విడిపోయియుండును.

ద్రోణపర్వమునందలి కవిత్వ మారయుటకై రెండుమూడు పద్యములుదాహరింతును. ద్రోణుని మరణవార్తవిని ధృతరాష్ట్రుడు దుఃఖించుచు పలికిన మాటలివి:

క॥ వననిధి యింకిన తెరగున, కనక మహీధరము పారుగదలిన రీతిన్
దినమణి వ్రాలినకైవడి, ధనురాచార్యుండు పడుట తాళరు నిటులన్

సీ॥ గర్వ దుర్వార జన తిరస్కార శీలు
డతినిపుణ ధార్మికావన ప్రతతబుద్ధి
శత్రు సంతానమండగు చాపధరుడు
విడిచె రారాజుకొరకు జీవితము నకట

ఆ॥ వె॥ మందభాగ్యులైన మనవారి విజయాశ
యేమహాత్ము శాశయించియుండె
బుద్ధిబలముచేత బుధగురు వి సము
డతడు సమర నిహతుడౌట యెట్లు?

[ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి సౌజన్యంతో]

---డాక్టర్ బి. రామరాజు

చైనా వాయవ్య ఎడారిలో నూనెగనులు

పెకింగ్, డిసెంబర్ 20

యూనెస్ చైనాలోని మొట్ట మొదటి నూనెగని కేంద్రం. మొట్ట మొదట్లో దాదాపు నాలుగు వేల జనాభా మాత్రమే ఉంటూ వచ్చిన యీ పట్టణం గడచిన పదకొండు సంవత్సరాలలోపల కొన్ని లక్షల జనాభాగల ఒక మహానగరంగా మారిపోయింది.

ఈ నగరాన్ని దూరంనుండి చూచినట్లయితే రాత్రిళ్లు ఎలక్ట్రిక్ దీపాల వెలుగులో యెంతో కనులపండువుగా కనబడుతూ ఉంటుంది. ఇది చైనా పశ్చిమ చివరన ఉన్న యెడారిలో వున్నది.

నూనెగనులు అభివృద్ధిచేయబడటం వల్ల యూనెస్ నగరానికినూతనజీవితం ఆరంభమయింది. 1937లో ఆప్రాంతంలో నూనెగనులు కనుగొనబడిన నాటికి తోడేళ్ళు తిరుగుతూ ఉండేవి. నూనెగనులు కనుగొనబడిన తర్వాత క్యుమింగ్‌టాంగ్ అభివృద్ధినిరోధకులు తోకముడిచిపారిపోయిన వరకుకూడా ఆనగరం అభివృద్ధిలోకి రాలేదు. క్యుమింగ్‌టాంగ్ యొక్క పదిసంవత్సరాల అవకతవక నిర్వహణవల్లా, ఆదిమపద్ధతి దోపిడీ విధానంవల్లా ఆప్రాంతం అతి అధ్వాన్నపు పరిస్థితికి వచ్చేసింది. నూనెనిధులుసరిగ్గా వినియోగించుకోబడటానికి వీలులేకపోయింది.

యూనెస్‌లో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి విముక్తితర్వాత, అందులో ముఖ్యంగా చైనా జాతీయాధికరణంలో 1958 సంవత్సరంలో పెద్ద ముందడుగు ప్రారంభమయిన తర్వాత బ్రహ్మాండంగా అభివృద్ధిపొందింది.

1958-59లో యూనెస్ విముక్తికి పూర్వపు పదిసంవత్సరాల్లో ఉత్పత్తి అయినమొత్తానికి ఐదురెట్లు అధికంగా క్రూడ్ ఆయిల్‌ను ఉత్పత్తిచేసింది. అనగా, 1950 మొదలుకొని 1957 వరకు ఉత్పత్తి అయినదానికి దాదాపు సరిసమానంగా ఉత్పత్తి అయిందన్నమాట. ఆ తర్వాతగూడా ఉత్పత్తి మరింతగా అభివృద్ధి అవుతున్నది. ఈ సంవత్సరపు మొదటి త్రైమాసికాన్లోనే 1960 ఉత్పత్తి లక్ష్యంలో 75 శాతం పూర్తిచేయబడింది.

1953 ప్రారంభమయిన చైనా దేశపు ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే యూనెస్ అభివృద్ధి ప్రారంభమయింది. ప్రణాళికలోని బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని అమలు జరపటానికి సాధ్యమైనంత వేగంగా నూనె ఉత్పత్తిని పెంపొందజేయటం అవసరమయింది. దేశం అన్ని ప్రాంతాల నుండీ కార్మికులు, కర్షకులు, గొడ్డు కాపర్లు, సైన్యంలోంచి విడుదల చేయబడిన సైనికులు, విద్యార్థులు నూనె ఉత్పత్తిలో పాల్గొనటానికి యూనెస్‌కు వెళ్ళారు.

చలికాలంలో చలీ; ఎండాకాలములో యెండ విపరీతంగా ఉండే యీ ప్రాంతంలో స్త్రీ, పురుష సర్వేయర్లూ, భూగర్భ శాస్త్రజ్ఞులు రాత్రింబగళ్ళు కష్టపడి పనిచేశారు. పదకొండు సంవత్సరాలపాటు యీ విధంగా విశాలమైన యెడారుల్లోనూ, మంచుతో కప్పబడిన పర్వత ప్రాంతాల్లోనూ పనిచేశారు. వారు వెళ్లిన చోటల్లా డ్రిల్లింగ్ యంత్రాల ధ్వని వినబడసాగింది. ఎర్రజెండాలు యెరుపుసాగాయి. ఇలా అనేక కొత్త నూనెగనులు కనుగొనబడ్డాయి.

రు.3వేలు విలువగల సిగరెట్‌కేస్ చోరీ

హైద్రాబాద్, డిసెం 20

యాఖుత్‌పురాలోని శ్రీ మాల కొండారెడ్డి అను నాతని యింట గత గురువారంనాడు 3వేల రూపాయల విలువచేసే సిగరెట్‌కేసు దొంగలించబడింది దాన్ని ఆయన పాలాజ్జంగ్ మ్యూజియంనుండి కొన్నారు.

నల్లగుట్ట(సికింద్రాబాద్)లో మొన్న పాఠశాలకు వెళ్ళిన ఒక బాలిక తిరిగి యింటికి రాలేదు. ఎవరో మెనుబలవరించారో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

రూ. 1500 విలువగల గంజాయిని అక్రమంగా స్వాధీనంలో ఉంచుకున్న వేరానికి నిన్న ఆబిడ్స్‌లోని ఒకహోటల్‌లో బసచేసిఉన్న నాగార్జునసాగర్‌లోని ఒక ప్రయివేట్ మోటారు కంపెనీ ఉద్యోగి శ్రీ రాజారావు అనునాతనిని నగరపోలీసులు అరెస్టు చేశారు.

ఓపిక, ఆరోగ్యం, దిదృష్ట- యీ మూడు అనుకూల్యాలూ ఉండాలే గాని- ఉంటేనా- యీడిసెంబరు నెల ఉత్తర ద్రామాల నెల. వసూళ్లకు తిరిగే వాళ్ళు తిరుగుతూనేఉంటారు. కళ కోసం చేపేవాళ్లు చేపుతూనేఉంటారు. వసూళ్లసమస్యతో యీసారి ఆంధ్రాభ్యుదయోత్సవాలు జనవరిలోకి మారాయిగాని లేకపోతేనా-ఇప్పటికైనా తెక్కేసుకోండి! ఏడోతారీఖున ప్రారంభమై వరసగా నాల్గురోజులు రోజుకు మూడేసి నాటికలచొప్పున కాలోలు రమారమి పది నాటికల వరకూ ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్ వారు పోటీ ప్రదర్శనలు నిర్వహించారు. ఈనెల 9వతేదీన సుమండి మూడు నాటకాలు- హైద్రాబాద్‌లో ఒక కన్య వివాహనహోయార్థం జయశ్రీ నాట్యమండలివారు హడావుడిగా "గృహప్రవేశం" ప్రదర్శిస్తే ఆరాత్రి శ్రీకృష్ణ నాట్యకళామండలి వారు అతిపూనికతో నిద్రహారాంతో పూర్వ ప్రదర్శనలకు మెరుగులుపెట్టి "శ్రీరామాంజనేయ యుద్ధం" ప్రదర్శించారు. మరో బృందం "పాండవోద్యోగవిజయాలు" యథోచితంగా వేశారు. ఆమరునాడు "కప్పలు" నాటకం పడింది తర్వాత రోజునుండి నాల్గుదినాలపాటు ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీవారు "నాటకాల తిరునాళ్ల" జరిపారు. ఈ నాటకాల తిరునాళ్ళసందడిలోనే 14వ తేదీనరాత్రి యువజన ప్రతినిధివర్గానికి జరిగినస్వాగతసన్మానసభలో ప్రతినిధి వర్గంవారు మనకు మనవాళ్ళు వారికి కొన్ని సాంస్కృతిక ప్రదర్శనలు చూపించారు. ఈప్రదర్శనలకు హోలు కిక్కిరిసిపోయిందంటే నమ్మండి. అందర్నీ ఉర్రూతలూగిస్తూ వాళ్ళు నలుగుపాటలు పాడారు, నాలుగు వాద్యాలు వాయించారు, నాలుగు నృత్యాలు చేశారు! మొత్తానికి సంగీతజ్ఞులనుకున్నారు. మనసంగీతానికి రష్యా ప్రతినిధివర్గం ప్రదర్శించిన సంగీతానికీ సారూప్య సామీప్యాన్నాయని. (నాకు తెలియదు సుమండి). ప్రతినిధివర్గం మళ్లీ వెళ్ళిపోతుందన్న తొందరలో మనవాళ్ళు అనుకున్న కార్యక్రమాన్ని కోతకోసుకొని ఒక బృందగానం, నృత్యం, బుర్రకథ మాత్రం ప్రదర్శించారు. శ్రీ భాగవతుల రామకోటయ్యగారి శిష్యురాండ్రు చిరంజీవులు జి ధర్మరాణి, సి. ఛాయాదేవముఖ్యులు ప్రదర్శించిన దివ్యనృత్యం, వేటగానినృత్యాలు రష్యాయువజనులకు మన పసిపిల్లలేఎంతవారో అర్థంచేశాయి. పిల్లలు వర్ధమానులను కున్నారు పలువురు. చెన్నర్తిదళం చెప్పిన బుర్రకథ సమయాభావంవల్ల చాలా అసంతృప్తికరంగా ముగిసింది. రష్యావాళ్ళని మరం ఆదరించి చక్కగాచూశాం, మనవాళ్ళకి ఆదరబాదరా ప్రదర్శించుకొని మరిఎటువంటి అభిప్రాయాన్ని వాళ్ళకు కలిగించుకున్నామో! మొన్నటి ఆదివారం సుమండి, మరో నాటకం "విషఘటియలు" విజయకళాసమితివారు సుమారు స్థాయిలో ప్రదర్శించారు చలి ఎముకలు కొరికేస్తూ నడుస్తున్నప్పటికీ నగరంలో సాంస్కృతిక ప్రదర్శనల నిచ్చెనమెట్లు తరగడం లేదంటే- మరి డిసెంబరునెల డ్రామాలనెల కాకపోవడమేమిటి?

అకాడమీ వారి "నాటకాల తిరునాళ్ళు"కు అధ్యక్షతవహించిన నాటకకళా ప్రపూర్ణ (తుదిరోజున అకాడమీవారు సన్మానించి యిచ్చిన బిరుదు) పద్మశ్రీ స్థానం నరసింహారావుగారు మన ఆంధ్రప్రదేశ్‌లో నాటకశాలల అవశ్యకతచెపుతూ కనీసం ఆరుబయట రంగస్థలమైనా ఏర్పడాలని సూచించారు. చాలామంది తలవూపారు. కాని చలి నెల అయినా డిసెంబర్‌లోనే నాటకాలన్నీ దండగ్రుచ్చబడితే ఓపెన్ ఏర్ థియేటర్ సంప్రదాయం ఎలా పెరుగుతుంది? ఓపెన్ ఏర్ థియేటర్ అభివృద్ధికి యీ "నాటకాలనెల"ను ఏ వేసవికాలానికో మార్చుకోడం మంచిది కాదూ! ఏమంటారు? దాని కేమిటిగాని తెలుగువాళ్ల నాటకాభిమానం (అర్ధరాత్రిదాటి చలిఎక్కువైయిళ్ళమీద ధ్యాసమళ్ళినప్పుడు మాత్రం యీపదాన్ని "నాటకాలపిచ్చి"గా మార్చుకొని వాడినవాళ్ళూ ఉన్నారు లెండి) అకాడమీ నాటకాల తిరునాళ్ళలో బాగా వ్యక్తమైంది ప్రజలూ, రంగస్థల ప్రయోక్తలూ కూడా వృత్తిరంగస్థలం వైపే మొగ్గుతున్నారూ అని అర్థమైంది. ఎందుకంటారేమో- కంట్రాక్టు నాటకం స్థాయిలో ఎన్నో సార్లు చూసిన "పాండవోద్యోగ విజయాల్ని" యీసారి వృత్తిరంగస్థల స్థాయిలో నిర్దుష్టంగా ఉత్తమంగా ప్రదర్శించడం చూశాం. వ్యక్తిగత విలువలతో పాత్రోన్మీలనం సాధించబడినప్పటికీ నటీనటులంతా పాత్ర గత స్ఫూర్తితో వ్యక్తిత్వాల కొకసంపుటీకరణం కూర్చుకొని ఇక ఇంతకుమించిన ప్రదర్శనం (పాండవోద్యోగ విజయాల్లో) ఉండజాలదనిపించారు ఈప్రదర్శనంలో మైకర్ పాత్రలు కూడా మెజార్టీ పొందడం విశేషం. ఎమెచ్యూర్లయినప్పటికీ వృత్తిరంగస్థల నైపుణ్యాన్ని నిబ్బరంగా ప్రదర్శించారు ఇక భయం లేదనేట్లు, "భయం" నాటకంద్వారా రామవ కళాసమితివారు. సమకాలీన యితివృత్తంతో యీనాటకం ఉత్తమ ప్రదర్శన గణ్యతను పొంది నానాటికీ సమితికృషికి కార్యాక్షణగానిలుస్తున్నది చారిత్రక వాతావరణంలో నడిచిన "ప్రతాపరుద్రీయం" నాటకం చాల ఎమెచూరిష్‌గా నడిచింది. దీన్ని ప్రదర్శించిన పట్టాభిపురంగానసభవారు ఇంకా ఎంతో కృషిచేస్తేగాని ఆనాటకాన్ని రక్తికట్టి చలేరు ఒక్క యుగంధరుడు, సుల్తానేల పాత్రల్ని మినహాయిస్తే నాటకం వృథాప్రయాస. విచ్చిపోడుగా యుగంధరుడి నటనకూ వాచికాంగి కాభినయాలకూ ప్రేక్షకప్రశస్తి మర్మ భావోద్దీప్తి కలగాలంటే ఆవేశపు ఆహార్యంమార్చి ఒక ఉత్తమస్థాయి సందర్భోచిత నటనతో ఆపాత్రకు కొత్తదృక్పథాన్ని కలిగిస్తే తప్ప ప్రతాపరుద్రీయం విజయవంతం కాబోదనిపిస్తుంది. యుగంధరపాత్రను తమ దుర్యోధనపాత్రవలే ఒక విశిష్ట స్థానానికి కొంపోవడానికి ప్రయత్నిస్తున్న శ్రీ మూళిపాళ సీతారామశాస్త్రిగారు యీవిషయాన్నికూడా దృష్టిలో ఉంచుకుంటే బాగుంటుంది. తరువాత అకాడమీవారు కష్టసాధ్యమైన విజయాన్ని సాధించారు "కన్యాశుల్కం" ప్రదర్శనద్వారా. ఇండియన్ నేషనల్ థియేటర్ ప్రదర్శన అయినప్పటికీ యిందులో పాల్గొన్న ముఖ్యులంతా అకాడమీకి ఆప్తులు. కార్యకర్తలూ కాబట్టి "కన్యాశుల్కం" ప్రదర్శనం అకాడమి సొంతప్రదర్శన మన్నప్పటికీ విప్రతిపత్తి ఉండదు. అన్నిటికంటా అత్యంత విజయవంతమైన ప్రదర్శనం యిది. ఇందుకు "నటీనటులతోపాటు ప్రయోక్త శ్రీ అబ్బూరి రామకృష్ణరావుగార్ని అభినందించాలి. "కన్యాశుల్కం"అన్న పేరుకుసంబంధించినంతవరకూ కథను నాటకంలోంచి ఎడిట్‌చేసి ప్రదర్శించారు. ఇందులో గిరీశంపాత్రకు ప్రాముఖ్యాలేనందుకు పెదవివిరిచినవారున్నారు. ప్రయోక్తలఉద్దేశంఎడిటింగ్ విధానం ప్రేక్షకులకు విడమరిచిఉంటే యీకొద్దిపాటి పెదవివిరుపూ లేకుండా ఉండేది. అదే యీప్రదర్శితభాగంలో గిరీశం, బుచ్చమ్మ, వెంకటేశాల్ని తొలగించి నభవికీ కథాసంవిధానం దెబ్బతినేది.

కాని కన్యాశుల్కమంటే గిరీశమే అనే ఒకఅభిమాన దృక్పథంనుండి తప్పుకోలేకపోవచ్చు ఆపాత్రలుకూడా ప్రదర్శనగతంగా అప్రధానస్థాయిలో నైనా నిలుపబడ్డాయి. "సాయంకాలమైంది" అన్న డైలాగ్‌నుండి అన్నిహోత్రావధాన్ల ఇంట గిరీశం ప్రవేశించేమొదటిభాగం తనఎలోప్‌మెంట్ "కార్యక్రమం నిర్వహించుకొని మళ్ళీ సౌజన్యారావు యింట డాబిట్ కథ అడ్డంగా తిరిగింది" అనే చివరిభాగం కలిపి మరో "గిరీశాయణం"గా ప్రదర్శించే అవకాశానికి యీప్రదర్శనం సూచ్యార్థసూచనమే మో! ఇండియన్ నేషనల్ థియేటర్ వారు పూనుకొని వచ్చేయేడు అకాడమీవారు తీర్మానించినట్లు గురజాడ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ సందర్భంగా "గిరీశాయణం" ప్రదర్శనకు సన్నిద్ధంకావడం మంచిదే. అకాడమీ తిరునాళ్ళు కేవలవృత్తి రంగస్థల ప్రయోక్తలుగా మన్ననగడించిన సురభికంపెనీ వారి "వసంతసేన" ప్రదర్శనంతో గిముయడం నాటకకళాభిజ్ఞులు వృత్తిరంగస్థలానికి దారి తీస్తున్నారనడానికి. అకాడమీ దృక్పథానికి, ఒకపరోక్ష తార్కాణమే మో! శూద్రకుని మూలానికివన్నె తెస్తూ జరిగిన శ్రీ మల్లాది వేంకటకృష్ణశర్మగారి అనువాదంతో సురభివారి "వసంతసేన" ఒకచక్కని తెలుగు సినిమా చూసినట్లే గడిచింది. ట్రాలీ పద్ధతి రంగస్థల నిర్మాణంతో ఋణాల్లో సెట్టింగులమార్పు హైద్రాబాద్ ప్రేక్షకులకు ఒకకొత్తదనాన్ని చూపించింది. ప్రయోగపద్ధతులమీదనేకాక నటనా కౌశల్యంపట్లకూడా శ్రద్ధచూపుతూ వృత్తి రంగస్థల విజయానికి సురభివారు నిదర్శనంగా నిలిచారు. ప్రదర్శనం మొత్తంమీద వాళ్లయిదుగురోళ్లి మాత్రం కొద్దిగాచవుకపాటుటాట్లు న్నట్లు తోచినా సురభివారి ప్రదర్శనం ప్రశస్తమైనదే. వృత్తిరంగస్థల పద్ధతిని అకాడమీవారు నిర్వహించజూస్తున్న శాశ్వత నటీనటవర్గం పథకం కోసం సురభి హరిహంగులు అనుసరణీయాలే. వృత్తిరంగస్థలావశ్యకతను పరోక్షంగా నొక్కివక్కాణింపజేస్తూ ఒక పౌరాణిక, ఒక ఆదునాతన, ఒక కచారితక, ఒకసాంఘిక, ఒక ఐతిహాసిక యితివృత్తాల్ని ప్రేక్షకులకు పంచిపెట్టిన అకాడమీ ఉత్సాహమూ అభినందనీయమే —

"చాప్లిన్‌వోయ్ నీసంభావనలు చలికాలం, యిళ్లకు పోనక్కర్లేదా. క్లబ్ మూయాలి. లే"అంటూ ఆచివర్నించి మావాజమ్మ అరిచాడు. బాతాఖానీ క్లబ్‌లో యివ్వాళ తన ఉపన్యాసానికి అవకాశం చిక్కలేదేఅన్నఆక్రోశాన్ని కంఠంలో మాడ్యులేట్ చేస్తూ.

— సాధారణుడు

భారత అభివృద్ధి కృషికి విదేశ సహాయం అవసరం

టి. సి. ఎం. నిపుణుల సభలో శ్రీ లాల్

గోలకొండ గ్రంథాలయము

జీవిత ప్రవాహం;

రచన: శ్రీ పి. వి. రత్నం, ప్రచురణ: జయా పబ్లికేషన్స్, విజయవాడ. 2 215 పేజీలు. సాదా ప్రతి మూడు రూపాయలు.

ఇందులో జీవిత ప్రవాహంయందు చూపు, రాగ విరాగాలు అనే ముచ్చటైన మూడు పెద్ద కథలున్నవి.

"జీవిత ప్రవాహం" లో బ్రతికి చెడ్డ ఒక వ్యక్తి జీవిత రంగాన్ని కాచి వడపోసి చెప్పిన "ఆత్మకథ" ప్రతిభావంతంగా చిత్రింపబడింది.

"ముందు చూపు" అనే కథలో ఔషధాలవారి జానకిరామయ్య పెంపుడు కొడుకు ఆనందరావు, ముందు చూపు లేక అహంభావంతో వ్యవహరిస్తూ విద్యార్థి దశనుండే చెడిపోయి, వ్యభిచారంతో, దుర్వ్యసనాలతో యిల్లు వళ్ళు గుల్ల చేసుకొని క్షీణించి చనిపోతాడు. అతని మిత్రుడూ బీదవాడూ అయిన రామారావు బాగుపడి ప్రయోజకుడు అవుతాడు. మిత్ర ద్వయంలోని యీ విభిన్న వ్యక్తిత్వం యీ కథలో అసమానముగా చిత్రింపబడింది.

"రాగ విరాగాలు" లో అందమైన అరుణ, డబ్బున్న హనుమంతరావు తనకోసం పరితపించినా నిరాకరించి, నిరుద్యోగంతో అలమటిస్తున్న నాగేశ్వరరావు దగ్గరకు లేచిపోయి దుర్భర దారిద్ర్యంతో కష్టాలుపడుతుంది. కన్నబిడ్డ పోయిన తరువాత రాబోయేదికి ఉద్యోగాలు లభించడంతో కథ సుఖాంతమవుతుంది.

పత్రికా పాఠకులకు చిరపరిచితులైన శ్రీ పి. వి. రత్నం యువకులైనా చెయ్యి తిరిగిన రచయితగా యిప్పటికే నిరూపించుకొన్నారు. ఆ యనకలం చకచకా సాగిపోతుంది. ఎక్కడా తడుముకోవటం ఉండదు. శైలిలో ఒకవిధమైన ప్రత్యేకత, స్పష్టతా, ఆకర్షణా ఉన్నాయి. ఎంతో ఉత్తేజకరంగా ఉంటుంది. పుస్తకం చదవడం మొదలుపెడితే పూర్తయేవరకూ విడవనీయదు. ఐతే, రచనలో కొంత తొందరపాటు కనిపిస్తుంది. క్రమేణా అది తగ్గితే శ్రీ రత్నం తెలుగు సాహితీ రంగములో ఒక రత్నంగా ప్రకాశించగల స్థాయికి రాగలరనడంలో సందేహము లేదు.

ఈ పుస్తకం పాఠకుల్ని విశేషముగా ఆకర్షిస్తుందని చెప్పవచ్చు.

హర్షధ్వనులు:

ఇదీ శ్రీ పి. వి. రత్నం రచనే. ప్రసాద్ అండ్ కంపెనీ, ఏలూరు ప్రచురణ. సోల్ డిస్ట్రిబ్యూటర్స్: ప్రజా ప్రచురణలు, పవర్ పేట, ఏలూరు- పశ్చిమ గోదావరి జిల్లా. 48 పేజీలు, 75 నయాపైసలు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ పి. వి. జి. రాజు, కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఎం. ఎల్. ఏ. లపై వ్రాసిన ఐదు వ్యాసాలు యీ చిఱు పొత్తాన్ని అలంకరించినవి. అందులో అల్లూరి వావిలాలలపై వ్యాసాలు గోలకొండ పత్రికలో ప్రచురింపబడినవే.

రచయిత ఎంచుకొన్న ఐదుగురూ రాజకీయ రంగంలో విశిష్టమైన వ్యక్తులు. అయితే వారిని గురించిన సమగ్ర జీవిత చిత్రణ యిందులో లేదు. రచయితకు వారితో గల పరిచయాన్ని పురస్కరించుకొని వ్రాసిన ప్రశంసా వ్యాసాలే యివి.

ప్రతి వ్యక్తిలోనూ- ఎంత గొప్పవాడైనా- కొన్ని మంచి గుణాలు, కొన్ని చెడ్డ గుణాలూ ఉండటం సహజం. కొందరిలో మంచి పాలు ఎక్కువగా వుండవచ్చు, మరికొందరిలో తక్కువ వుండవచ్చు. జీవిత చిత్రణలలో రెండింటినీ పేర్కొంటేనే అది సమగ్రమౌతుంది. శ్రీ పి. వి. రత్నం ప్రశంసతోబాటు ఆయా నాయకులపై విమర్శనుకూడ పేర్కొని ఉంటే యీ పుస్తకం మరింతగా రాణించి ఉండేది.

ఐదుగురు నాయకులూ ప్రసిద్ధులగుటచే వారిని గురించి తెలుసుకొని పాఠశాల విద్యార్థులు ఉత్తేజాన్ని పొందగలరు. వారు చదివేవాటిలో విమర్శ లేకపోవడమే వాంఛనీయము కూడ. విద్యాశాఖ యిలాంటి పుస్తకాన్ని ప్రోత్సహించి పాఠశాలలకు అందుబాటులో ఉండేటట్లు చేయగలదని ఆశిస్తున్నాం.

సంస్కృత సంభాషణీ పాఠమాల: రెండవ పాఠ పుస్తకము:

రచయిత వైద్య శిరోమణి పుల్లగుమ్మి శ్రీనివాసాచార్యులు (ప్రధానోపాధ్యాయ) పేజీలు 122, వెల: రు. 1-50 నయాపైసలు. ప్రాప్తిస్థానము సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత ఎడ్యుకేషన్, శ్రీరంగ నిలయం, గగన్ మహల్ రోడ్ హైదరాబాదు(ఆం.ప్ర) లేక పుల్లగుమ్మి శ్రీనివాసాచార్యులు ఇంటి నెంబరు 5-8 60 గద్వాల హౌస్ కాంపల్లిస్టేషన్ రోడ్ హైద్రాబాద్ (ఆం. ప్ర).

రచయిత గద్వాల సంస్థానములో వ్యాకరణ పండితులుగా నియమింపబడియుండిరి. వర్తమాన కాలమున భారతప్రభుత్వము అన్ని రాష్ట్రముల యందును సంస్కృత భాషాభివృద్ధికి ప్రోత్సాహమిచ్చుచున్నది. ఈ సదుద్దేశమును అవలంబనముగ తీసికొని శ్రీ ఆచార్యులవారు క్రమకు వెనుదీయక తమ పాండిత్యము లోకోపకారమునకు వినియోగపడునట్లు యీ పాఠ్య గ్రంథములు రచించిరి. విద్యార్థులకు దురవగాహముగానుండు అనేక క్లిష్ట విషయములను వీరు సులభశైలిలో వివరించిరి.

క్రమశిక్షణతో పరిశ్రమ చేసిన విద్యార్థులు సంస్కృత భాషయందు సంభాషించుటకుగాని రచన సాగించుటకుగాని సమర్థులు కాగలరు.

వెలువడనున్న తృతీయ భాగమును కూడ పఠించిన పిదప భాషాజ్ఞానము సంపూర్ణముగా అలవడుననుటలో సందేహములేదు. మరియు ఇంగ్లీషు పదములుకూడ ప్రతి శబ్దమునకు ధాతువునకు పొందుపరచియున్నారు. అందువలన సంస్కృతమును ఇంగ్లీషులో పెట్టుటకును, ఇంగ్లీషును సంస్కృతములో పెట్టుటకును సదుపాయము కల్పింపబడినది.

సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత్ ఎడ్యుకేషన్ వారు ఈ పాఠమాలలోని మూడు గ్రంథములను నిర్బంధపఠనీయ గ్రంథములుగా నిర్ణయించి యుండుటచే వీటి ప్రాశస్త్యము విశదమగుచున్నది.

మానవ కర్తవ్య సందేశము.

రచన: బాలానందస్వామి(పేరంటపల్లి స్వాములవారు), అనువాదం: "నిర్మలం". ప్రకాశకులు: బాలానంద భక్త బృందము (రిజిస్టర్డు), రాజమండ్రి. బౌండు డెమ్మీ సైజు- 300 పేజీలు. వెల: ఐదు రూపాయలు. ప్రతులను వెంకటరమణా అండ్ కో, మెయిన్ రోడ్, కాకినాడ నుండికూడ పొందవచ్చు.

గోదావరీ తీరపు పాపికొండల ప్రాంతంలో శ్రీరామకృష్ణ ముని వాటం నిర్మించి అశేష భక్తజనాన్ని ఆకర్షిస్తున్న శ్రీ బాలానందస్వామి 35 సంవత్సరాలపాటు తపస్సులో, భక్తి, జ్ఞాన నిష్ఠలలో కాలం గడిపిన తరువాత వ్రాసిన యీ గ్రంథములో అనేక జీవిత సత్యాలను, ఉత్తమ జీవన విధానాన్ని విపులీకరించారు. సాంఘిక సారథులకు హెచ్చరికలు, రాజకీయ నాయకులకు హితవులు. సామాన్య మానవులకు ప్రబోధముజేస్తూ మానవ కర్తవ్యాన్ని వివరించారు. పోషణ పదార్థాల ఆవశ్యకత, వివిధ అలవాట్ల మంచిచెడ్డలు, ఆరోగ్య సహకారములాంటి అనేక అంశాలపై తమ సూచనలు యిచ్చారు. ప్రాపంచిక కార్యకలాపాలలో మునిగి, భోగభాగ్యాల అశాశ్వతత్వమును గమనించి, ఏదో తీరని అసంతృప్తి వలన బాధపడుతూ ఆధ్యాత్మిక పిపాసను కలిగిఉండి మార్గము కనిపించనివారికి యీ గ్రంథం ఉపకరిస్తుంది. ఆధ్యాత్మిక విధానాలు అర్థం చేసుకొని, ఆ పద్ధతియే మానవ కర్తవ్యమని యీ గ్రంథం ఉద్బోధిస్తుంది.

బాలానంద స్వామి వ్రాసిన యీ ఉత్తమ గ్రంథాన్ని ఆయన శిష్యవర్గానికి చెందిన "నిర్మలల" చక్కటి శైలిలో అనువదించారు. ఈ గ్రంథం ఆధ్యాత్మిక పిపాసగలవారందరినీ విశేషంగా ఆకర్షించగలదడంలో సందేహం లేదు.

శ్రీ బాలానంద స్వామి జీవిత విశేషాలు:

రచన: నిర్మలం. ఇదీ బాలానంద భక్త బృందం, రాజమండ్రివారి ప్రచురణే. బౌండు 262 పేజీలు. వెల: మూడు రూపాయలు.

పాపికొండల సమీపంలో ఆశ్రమాన్ని నెలకొల్పుకొని కేవలం భక్తి, జ్ఞానాలలో నేగాక ఆ సమీప గ్రామములలోని ఆటవికుల దుస్థితిని తొలగించుటకు అవిరళ కృషి సలుపుతూ కూడ ఆశ్రమంలోని నిత్య పూజా విధానములకు, శిష్య శిక్షణకు అంతరాయం కలగకుండా వ్యవహరిస్తున్న శ్రీ బాలానందస్వామి భక్తి, జ్ఞాన, కర్మయోగాదులు మూడింటినీ అనుభవపూర్వకముగా సాధించి, నిరూపించిన మహాయోగి. సగుణ, నిర్గుణ సమన్వయం ద్వారా శివ కేశవాది భేదములకు అతీతులై లభించిన ప్రేమ, జ్ఞాన సామర్థ్య శక్తులన్నిటినీ విశ్వజనుల వాఙ్మయోదయానికి వినియోగించి తమ లక్ష్యాన్ని సాధించిన శ్రీ బాలానంద స్వామి ప్రజాభ్యుదయ కృషిలో ఎట్టి త్యాగానికైనా వెనుదీయనివారు.

స్వామివారి వంశము, జననము, పూర్వాశ్రమ విశేషాలు తెలియక రచయిత వాటిని యిందులో చేర్చలేదు. స్వామివారిని అడిగినా వారు చెప్పలేదట. అందువలన మామూలు పరిభాషలో యిది సమగ్రమైన జీవిత చరిత్ర కాదు. ఇది కేవల జీవిత విశేషములు. సమకాలికులైన స్వామి జీవిత చరిత్ర వివరాలు ఆయన శిష్యునికే లభించకపోవడం శోచనీయం.

వికాస భారతము:

ఆదిపర్వము. రచన: శ్రీ గొట్టిపాటి సుబ్బరాయలు. డెమ్మీ 120 పేజీలు, మూడు రూపాయలు. ప్రతులకు: కృష్ణా బుక్ స్టాల్, అనంతపురం అని వ్రాయాలి.

ఆదిమ దశనుండి అణు యుగము వరకు "సమగ్ర కథ" ను అంతగా వివరాలలోనికి వెళ్ళకుండా ప్రాధాన్యాన్ని విడవకుండా మామూలు పాఠకునికికూడ అవగాహనమయ్యేటంత తేలిక శైలిలో వ్రాయాలనే సంకల్పముతో శ్రీ సుబ్బరాయలు యీ ప్రథమ కావ్యాన్ని ప్రచురించారు మిగిలిన కావ్యాలన్నీ పూర్తయితే కవి ఆశయం నెరవేరగలదు.

ఈ కావ్యాన్ని ముఖ్య మంత్రికి అంకితమివ్వడం జరిగింది.

ఈయన కవిత్వంలో పటుత్వము, భావోద్వేగం వెల్లువిరుస్తుంది. ఉదాహరణకు యీ క్రింది పద్యాన్ని తిలకించవచ్చు:

కారులో వర్షములురాని కాలమందు
చేతికందిన పైరులు చెడుటజూచి
యేటి ప్రక్కన పైరు కన్నీటబడిపి
పారజాడగ యోచనల్ పారె కొన్ని.

జ్యోతిర్వేదము:

రచన: కీ. శే. గొబ్బూరు వెంకటానంద రాఘవరావు, శాస్త్ర విజ్ఞానము, చరిత్ర: తెలుగు-ఉర్దూ అకాడమీ, హైద్రాబాద్ వారి ప్రచురణ 230 పేజీలో బౌండు. వెల: తెలియదు.

భూమి పుట్టు పూర్వోత్తరాలు, మతాలు, ఖగోళ విశిష్టత, వేదములు, గ్రహణములు, నక్షత్రములు, వాటి పరిణామములు, ముహూర్తములు మున్నగు అనేకాంశాలపై ప్రాచీన విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర పరిజ్ఞానాన్ని జోడించి వ్రాయబడిన యీ గ్రంథము యీ అంశంపై తెలుగులో వెలువడిన ఉత్తమ గ్రంథమని చెప్పవచ్చును. ఈ వివరాలు తెలుసుకొనగోరు వారికి సమాచారం లభిస్తుంది. ఇంకనూ యీ విషయాలను (ఇంగ్లీషులో) చదువగోరు వారికి "ప్రవేశిక" గా ఉపయోగపడుతుంది.

చిత్ర సీమ

చలన చిత్రాల్లో వైడ్‌గాజ్ పద్ధతి

కొత్త వైడ్ గాజ్ పద్ధతిలో నిర్మించబడిన తొలి సోవియట్ చలన చిత్రం త్వరలోనే మాస్కోలో విడుదల కానున్నది. "ద టేల్ ఆఫ్ ది స్లీమింగ్ ఇయర్స్" అనే యీ చిత్రానికి జూలియా సోల్న త్సెవా దర్శకత్వం వహించారు. ఈ రకం చిత్రాలను ప్రదర్శించే ప్రొజక్టరు "మిర్ సినీమా ముందిరంలో నెలకొల్పబడింది.

మామూలు ప్రామాణిక 35 మిల్లీ మీటర్ ఫిల్ముకు బదులు యీ చిత్రం 70 మిల్లీమీటర్ ఫిల్ముపై తీయబడింది. దీనివల్ల బొమ్మ చాల కాంతివంతంగా మరింత స్పష్టంగా వుంటుంది. ఇది 22,5 మీటర్ల తెరమీద వేయబడుతుంది.

పెనోరమిల్ చిత్రాలకంటె యిది ఉత్తమమైనది, బొమ్మలో సహజత్వం ఎక్కువ. ప్రేక్షకులకు తెరపై జరుగుతున్న దానిలో పాల్గొంటున్నట్లు భ్రాంతి కలుగుతుంది.

మాస్ ఫిల్ము స్టూడియో మ్యూజియమ్

మాస్ ఫిల్ము స్టూడియోకు సంబంధించిన మ్యూజియమ్ మూడేళ్ళ క్రితం నెలకొల్పబడింది. ఈస్టూడియో ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా సేకరిస్తూ వచ్చిన చాల వస్తువులు యీ మ్యూజియమ్‌లో వున్నాయి.

ప్రసిద్ధ సినీమా చిత్రకారుడు వి. ఎగోరోవ్ రూపొందించిన ఫిల్ములకు సంబంధించిన అపురూపమైన అలంకారిక చిత్రాలను సేకరించి యిచ్చారు. సెర్గీ ఐసెన్‌స్టీన్, అలెగ్జాండర్ దోవ్‌జెంకో, వెసేవోలోద్ పుడోవ్‌కిన్‌లకు చెందిన స్వంత గ్రంథ సంచయాలనూ, చిత్రాలనూ, చిత్రాలనూ వారి కుటుంబాలు బహూకరించాయి. "పోటెమ్‌కిన్ యుద్ధ నౌక", "భూమి," "అమ్మ" వంటి చిత్రాల చరిత్రను అవి తెలియజేస్తున్నాయి. యువకులుగా వున్నప్పుడే "పోటెమ్‌కిన్" చిత్రం షూటింగ్ జరిపిన రోజులలో సెర్గీ ఐసెన్ స్టీన్, ఎడ్వర్డు టిస్సె (ఛాయా గ్రాహకుడు), గ్రిగోరీ అలెగ్జాండ్రోవ్ (నేటి ప్రసిద్ధ దర్శకుడు) వీరు ముగ్గురూవున్న ఛాయా చిత్రమొకటి వాటిలో వుంది.

30 చారిత్రిక చలన చిత్రాలలో చూపబడిన పెట్ బాసిల్ క్రైస్తవ దేవాలయం నమూనా యీ ప్రదర్శనంలో వుంది.

ఈ మ్యూజియంలో కవచం తొడిగివున్న ఒక చిన్న బొమ్మవుంది, అది సినీ నటుడు బోరిస్ ఆండ్రియేవ్‌ను పోలివుంది. ఇది "ఇల్యాము రోమ్" చిత్రంలో డమ్మీగా వుపయోగించబడింది. అందులో ఇల్యా శత్రువులతో పోరాడినప్పుడు తిన్న దెబ్బలన్నీ దానికి తగిలాయి.

కేన్స్, వెన్నిస్, లండన్ తదితర నగరాలలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో సోవియట్ చలన చిత్ర ప్రవీణులు పొందిన బహుమతులు, యోగ్యతా పత్రాలూ కూడా యిందులో ప్రదర్శించబడ్డాయి.

గడచిన నాలుగు మాసాలలో యీ మ్యూజియమ్‌ను 500 మందికి పైగా విదేశీయులు సందర్శించారు.

"ఇవాన్ ది టెర్రిబుల్" చిత్రం నుండి "ది ఇడియట్" చిత్రంవరకూ అన్నిటిలో మహత్తర రష్యన్ కళా సాంప్రదాయాలు ద్యోతకమవుతున్నాయి.

చలన చిత్రాలు-బాలల విద్యా బోధన

బాలల చలన చిత్రాల ఉత్పత్తికి సోవియట్ దేశం ప్రాముఖ్యాన్నిస్తుంది. ఉక్రేనియా, బైలో రష్యా ఉజ్బెకిస్తాన్, తుర్క్‌మీనియా, లుత్వానియా, లత్వియా, జార్జియా, ఆర్మీనియా మొదలైన రిపబ్లిక్‌లకు స్వంత ఫిలిమ్ స్టుడియోలు ఉన్నాయి. ఈ స్టుడియోలన్నీ ఇతర చిత్రాలతోపాటు బాలల చిత్రాలను కూడా తీస్తుంటాయి.

రిపబ్లిక్‌ల స్టుడియోలేగాక మాస్కోలోని మరి ఐదు స్టూడియోలు కూడా బాలలకోసం చలన చిత్రాలను తీస్తూ ఉంటాయి. ఇందుకోసం అవి ప్రఖ్యాతి పొందిన స్క్రిప్టు రచయితలనూ, డైరెక్టర్లనూ నియోగిస్తుంటాయి.

మాస్కో సుభద్ర విజ్ఞాన చలన చిత్రాల స్టుడియో "విజ్ఞాన విషయాలు" అన్న పేరుతో రంగు రంగుల చలన చిత్రాలను తయారుచేస్తున్నది. ఈ చలన చిత్రాల్లో సాంకేతిక వైజ్ఞానిక రంగాల్లో సాధించబడిన సరికొత్త విషయాలను గురించి బాలలకు తెలియజేయబడుతుంది. ఇలాంటి ఒక చలన చిత్రంలో ఇటీవల సోవియట్ బాలలకు మొట్టమొదటిసారిగా రోదసిలోకి వయనించి వచ్చిన కుక్కలు బేల్కా, స్ట్రేల్కాలు చూపించబడ్డాయి. ఈ వైజ్ఞానిక చలన చిత్రాలలో బాలలకు ముఖ్యంగా ప్రపంచంలోని వివిధ దేశాలను గురించీ, పర్వతాలు, యెడారులు, అగ్ని పర్వతాలు, సముద్రాలు మొదలైన వాటిని గురించీ తెలియజేయబడుతుంది.

"విజ్ఞాన విషయాలు" అనే చిత్రాలు బాల సాంకేతిక నిపుణులు, జీవ శాస్త్రజ్ఞులు జరిపే కృషిని గురించి ఇతర బాలలకు తెలియజేస్తుంటాయి. తమలాంటి బాలలే నౌకలు, యంత్రాలు మొదలైన వాటి నమూనాలను యెలా తయారు చేస్తున్నారో, పాఠశాలల ఆవరణల్లో మొక్కలను యెలా పెంచుతున్నారో చిన్నారి ప్రేక్షకులు వీటిలో చూడగలుగుతారు.

ప్రకృతికి సంబంధించిన చలన చిత్రాలు బాలలకు ప్రకృతి రహస్యాల గురించి తెలియజేస్తుంటాయి. సాంకేతిక శాస్త్రానికి సంబంధించిన చలన చిత్రాలు బాల సాంకేతిక ప్రవీణులు ఉపయోగించి సాంకేతిక పద్ధతుల గురించి తెలియజేస్తుంటాయి.

సులభ విజ్ఞాన చలన చిత్రాల స్టుడియో తయారుచేసిన చలన చిత్రాలు కొన్ని యితర దేశాలలో కూడా ప్రదర్శించబడుతున్నాయి. "ఉంగరం కథ" (పక్షులు వేరు వేరు ఋతువుల్లో ఒక ప్రాంతంనుండిమరొక ప్రాంతానికి వలసపోయే విషయానికి సంబంధించిన కథ) "రెక్కల పరీక్షకులు" (అడవులు పెరగటానికి పక్షులు యెలా దోహదం చేస్తాయో తెలియజేసే కథ), మొదలైన చలన చిత్రాలు యిదేవిధంగా ప్రదర్శింపబడుతున్నాయి. మరీ చిన్న వయస్సులోని బాలలకోసం "మామూలు విషయాలకు సంబంధించిన కథలు" అన్న శీర్షికతో ప్రత్యేకంగా చలన చిత్రాలు తయారు చేయబడుతున్నాయి.

కేంద్ర డాక్యుమెంటరీ చలన చిత్రాలనుతయారుచేస్తున్నది. వాటిలో ముఖ్యమైనవి" బాల సంఘ సభ్యుల" వార్తా చిత్రాలు, ఈ వార్తా చిత్రాలను తీయటం 30 సంవత్సరాలక్రితం ప్రారంభమయింది. 9-15 సంవత్సరాల లోపు బాలలకుద్దేశింపబడిన చలన చిత్రాలివి. వీటిలో సోవియట్ దేశంలోని, ప్రపంచం తదితర ప్రాంతాల్లోని బాలలకు సంబంధించిన వార్తా విశేషాలు చూపబడుతుంటాయి.

"ప్రపంచ చిత్ర పటంలో" అన్న శీర్షికతో తీయబడే చలన చిత్రాలు సోవియట్ బాలలకు అనేక దేశాలను గురించి తెలియజేస్తుంటాయి. భారత దేశం, క్యూబా, ఘనా, కాంగో మొదలైన దేశాలలోని ప్రకృతి సౌందర్యాన్ని గురించీ, అక్కడి ప్రజల జీవితాన్ని గురించీ వాటి స్వాతంత్ర్య పోరాటాల గురించీ యీ చలన చిత్రాలలో బాలలకు చూపించబడుతుంది. ఉదాహరణకు కూబాలో విప్లవానికి పూర్వం బాలలు పాఠశాలలకు పోకుండా పెద్దల్లాగే పనిచేయవలసి వస్తుండేది. కాని నేడక్కడ పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. ఇప్పుడు దేశమంతటా పాఠశాలలు నెలకొల్పబడుతున్నాయి. ఇలాంటి విషయాలే ఆ చలన చిత్రాల్లో చూపబడుతుంటాయి.

సోవియట్ దేశంలో బాలలను సన్మార్గంలో నడిపించటానికి తొడ్పడే చలన చిత్రాలు తీయబడుతూ ఉంటాయి. ఉదాహరణకు జోయా పామిలాలనే చలన చిత్ర దర్శకురాలు బడికిపోకుండా గాలిగా తిరిగే సోమరిపోతులను అవహేళనచేస్తూ ప్రహసన చలన చిత్రాలను తయారుచేస్తూ ఉంటుంది. బాలలు అలాంటి చిత్రాలను చూచి గుణపాఠాలను నేర్చుకొంటూ ఉంటారు.

సోవియట్ ఫిలిం స్టుడియోలు బాలల మనోల్లాసంకోసం దేవతా కథలను కార్టూన్ చలన చిత్రాలుగా తయారు చేస్తుంటాయి.

మాస్కోలోని గోర్కీ ఫిలిమ్ స్టుడియో, మాస్ ఫిలిమ్ స్టుడియో బాలల విభాగం పెద్ద పెట్టున కథా చలన చిత్రాలను బాలలకోసం తయారు చేస్తుంటాయి.

త్వరలో మాస్ ఫిలిమ్ స్టుడియో మూడు కొత్త కథా చలన చిత్రాలను విడుదల చేయబోతున్నది. వాటిలో "నా మిత్రుడు కోల్కా" అనే చిత్రంలో బాలలలో ఉండవలసిన ఆదర్శ ప్రాయమైన మైత్రిని గురించీ, వారిలో ఉండవలసిన నిజాయితీని గురించీ చిత్రించబడుతుంది. "రోడ్ రోలర్, వయోలిన్" అన్న చిత్రంలో కృషికీ, కళలకూ మధ్యగల సంబంధాల గురించి చర్చించబడుతుంది". ఎర్రి తెర చాపలు అన్న చిత్రంలో మానవుడు కరటూవచ్చిన కలలుయే విధంగా నిజమవుతున్నాయో తెలియజేయబడుతుంది.

రోవర్స్ కప్ ఫైనల్ పోటీలో ఆంధ్ర పోలీసు జట్టు గెలుపుపై ఫిల్ము సంశాఖ వార్తా చిత్రంలో దృశ్యాలు

బొంబాయిలో భారత, పాకిస్తాను జట్టుల మధ్య జరిగిన తొలి క్రికెట్ టెస్టు పోటీ దృశ్యాలు యీ వారాంతంలో విడుదలవుతున్న ఫిల్ము సంశాఖ తాజా వార్తా చిత్రంలో చేర్చారు. రోవర్స్ కప్ ఫైనల్ పోటీలో ఆంధ్ర పోలీసు జట్టు ఈస్టు బెంగాలు జట్టును ఓడించడం కూడా యిందులో ప్రముఖంగా చిత్రీకరించబడింది.

జపాన్ యువరాజు దంపతులు ఆగ్రా, గయ సందర్శించడం, ప్యారిస్‌లో యునైటెడ్ నేషన్స్ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ టాగూర్ శతజయంత్యుత్సవాలను జరపడం, ఢిల్లీలోనూ, దేశంలోని తదితర ప్రముఖ కేంద్రాలలోనూ తీసిన రెండవ బహుమతి బాండుల లాటరీ, రూ. 54 కోట్ల అప్పుకు సంబంధించి భారత, యునైటెడ్ స్టేట్స్‌సమర్థ్య కుదిరిన ఒప్పందంపై సంతకాలు జరగడం- యీదృశ్యాలుకూడా అందులో ఉన్నాయి.

మూలికాసంగ్రహాలయం ఫిల్ము సంశాఖడాక్యుమెంటరీ చిత్రం

"మూలికాసంగ్రహాలయం" అన్న పేరుతో యీవారాంతంలో విడుదల అవనున్న ఫిల్ము సంశాఖ డాక్యుమెంటరీ చిత్రంలో వనమూలికలను సేకరించి, భవిష్యత్తులో వాటినిగురించి పరిశోధనలు జరిపేందుకు భద్రపరచడం ఎంత కష్టసాధ్యమో వివరించబడింది.

దేశమంతటా వివిధ వృక్షప్రదర్శన కేంద్రాలూ, వాటికి అనుబంధించివున్న వనమూలిక సంగ్రహాలయాలు సంవత్సరం పొడుగునా కొత్త వనమూలికలను సేకరించే కృషి సాగిస్తున్నాయి.

వెలుగు నీడలు

అన్నపూర్ణావారి "వెలుగునీడలు" నటీనటులు: నాగేశ్వరరావు, సావిత్రి, గిరిజ, రంగారావు, రేలంగి, సూర్యకాంతం, జగ్గయ్య మున్నగు మేటి తారాగణంతో సిద్ధహస్తులైన నిర్మాతలతో ప్రతిభావంతమైన దర్శకత్వంతో తయారుచేయబడిన సాంఘికచిత్రం, ఈ చిత్రం సంక్రాంతికి జంటనగరములలో విడుదలకాగలదు. నవయుగ సంస్థవారు విడుదలచేస్తున్నారు.

ఫిలిం స్ డివిజన్ డాక్యుమెంటరీల ప్రదర్శన

ఈనెల 18వ తేదీన ఫిలిం స్ డివిజను వారి నాల్గు డాక్యుమెంటరీలు, ఒక వార్తాచిత్రం దిల్‌షాద్ టాకీసులో ప్రత్యేకాహూతులకు చూపించారు. డాక్యుమెంటరీలను ప్రజాదరణపాత్రం కావించడానికి ప్రజల్లో వీటిపట్ల ఆకర్షణ కల్పించడానికి సికింద్రాబాదులో గల ఫిలింస్ డివిజన్ శాఖవారు నగరంలో డాక్యుమెంటరీల ప్రదర్శనను ప్రయోగపూర్వకంగా నిర్వహిస్తున్నారు. హెచ్చేరియం(మూలికాలయం గ్రీన్ హెరిటేజ్ (వనసంపత్తి) అను రెండు చక్కని రంగుల డాక్యుమెంటరీలు ప్రదర్శించినవాటిలో ఉన్నాయి. మనదేశంలోని మూలికలకు చెందిన లైబ్రరీ (నమూనాలతోసహా)లు ఎలా పెంపొందింపబడుతున్నదీ, అరణ్య సంపద వినియోగం ప్రయోజనం ఎంత విలువైనదీ వివరించే యీ రెండు డాక్యుమెంటరీల్లో ఫొటోగ్రఫీ ఉత్తమంగా ఉంది. చిత్రాల్లో పొందుపరచిన ప్రకృతిదృశ్యాలనుఎన్నుకోడంలో చూపిన విజ్ఞత, కళాదృష్టికూడా అభినందనీయం. డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య శతజయంత్యుత్సవం సందర్భంగా తీసిన ఆయన జీవితచిత్రం విజ్ఞానప్రదంగా వుంది. వివిధ ప్రదేశాలలో ఆయన చూపిన ఇనుమడింపు ప్రతిభలను చిత్రంలో పరామర్శించారు. విశాఖపట్నం తేవునిర్మాణానికై డాల్ఫిన్స్‌నోస్‌వద్ద రెండు నౌకలను ముంచిన ప్రజ్ఞకూడా డా॥ విశ్వేశ్వరయ్యదే. అసంఘటనలనుకూడా యీ చిత్రంలో ప్రస్తావించిచూపిస్తే బాగుండేది. "టెమండస్ టైర్రిఫిల్స్" అను పేరుతో చూపిన డాక్యుమెంటరీచాల చవుకబారుగావుంది.

ఫిలింస్ డివిజనువారు ఎక్కువగా తెలుగులో డాక్యుమెంటరీల ప్రదర్శన పట్ల శ్రద్ధవహించాలి.

మూడు ప్రణాళికలు : రాష్ట్ర ప్రగతి

నాగార్జున సాగరం

శ్రీ పిడతల రంగారెడ్డి

(ప్రణాళిక, సమాచార శాఖల మంత్రి)

భూగోళం చుట్టూ 22 అడుగుల వెడల్పునా, ఒక అడుగు యెత్తునా ఒక రోడ్డు వేయటానికి సరిపోయే అంత మన్ను నాగార్జున సాగరం రెండు కాలువల నుండి త్రవ్వబడుతుంది. దీన్ని బట్టి యీ పని పరిమాణం యెంతో కొంతవరకు గ్రహించవచ్చు. ఇది కుడి, ఎడమల ప్రవహించే ముఖ్యమైన కాల్వల రెండింటి మాట మాత్రమే. వీటి నుంచి అనేకం చిన్నవీ, పెద్దవీ కాలవలు ప్రవహించి అమూల్యమైన జలాలను బీడువారిన పొలాలకు తీసుకపోతవి. ఈ కాలవల పొడవు తాలం 25000 మైళ్ళ వరకూ ఉంటుంది. కుడి వైపు పెద్ద కాలవ ఒక్కటే 316 మైళ్ళుంటుంది. ఇదే ఒక చిన్న నదవలె ఉంటుంది. ప్రపంచంలో యింత పెద్ద కాలవ నీటి పారుదల కోసం యేర్పడ్డది యింకోటి లేదు. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలో 20 లక్షల ఎకరాల భూమికి యీ కాలవ వల్ల నీరు లభిస్తుంది. మొదటి అంచె నిర్మాణములోనే యిది చంద్రవంక, నాగులేరు, గుండ్లకమ్మవంటి పెద్ద నదులను దాటవలసి వుంది. ఒక గొండల వరసకూడా దాటవలసివుంది. ఇక్కడ 4133 అడుగుల పొడుగు గల రెండు సొరంగాలు త్రవ్వుతారు. ఇదేమాదిరి యెడమ కాలవకూడా 7500 అడుగుల పొడుగు గల సొరంగం గుండా ప్రవహిస్తుంది. ఈ కాలవ పూర్తి పొడుగు 140 మైళ్ళుంటుంది. నల్గొండ, ఖమ్మం జిల్లాలలో పది లక్షల యెకరాల నేలకు నీరిస్తుంది యీ కాలవ. చివరకి కట్టలేరు అనే ప్రవాహంలో కలిసిపోతుంది. కాని దాన్ని యింకా 65

(3 వ పేజీ తరువాయి)

భారతీయుల హృదయాలపై గొప్ప ప్రభావాన్ని ప్రదరించినవి. 27 సంవత్సరాల స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనుభవాన్నిబట్టి భారత లక్ష్యంపట్ల అమెరికన్లు ప్రదర్శించిన స్నేహపూర్వకమైన ఆసక్తికి భారతీయులు యెంతో సంతోషించారని చెప్పగలను. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన నాటినుంచి దాని అభివృద్ధికి అమెరికా గొప్ప సహాయము చేసింది. ఇక్కడ సమావేశమైన నిపుణులే అందుకు చక్కని నిదర్శనం. స్వప్రయోజనాలులేకుండా మీరంతా భారతాభ్యుదయ కార్యకలాపాలలో పాల్గొనటం నిజం చెప్పాలంటే అదొక అసాధారణ విషయం."

చేనేత, చర్మ వస్తువులు, ఖద్దరు వగైరా కుటీర పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడే సలహాలు ఇవ్వవలసిందిగా శ్రీ శాస్త్రి ఆ సమావేశంలో అమెరికన్ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. "ఈ రంగంలో విజయం సాధించగలిగితే కోటానుకోట్ల భారతీయ శ్రమజీవుల ప్రగతికి నూతన అవకాశాలు ఆశలు చిగురించగలవు" అన్నారాయన.

భారతదేశంలో వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న 200 మందికిపైగా సాంకేతిక సహకార సంస్థ నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ శాస్త్రి నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిలు కృషిని కొనియాడారు. "ఉత్పత్తి కేవలం

ఆకాశవాణి

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం డిసెంబర్ 22

ఉ: 6-30 సుప్రభాత్: 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్కెట్ ట్యూన్స్, 8-35 హిందూస్థానీ సంగీత పరిచయము. 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 స్త్రీ సంసార్, (ఉర్దూ). 1-30 రేడియో కళాశాల, (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 అంబాదాస్ ఆప్టే: 2.10 ఉ.వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు, (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 8-45 పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే). 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ లోకగీతాలకు, 7-00 తె-వా, 7-15 కలమ్ ఏ. శాయిర్ బా జబాన్-, 7.30 హైదరాబాద్ వి వలె, 9-00 అం-వా, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 యూనుస్ హుస్సేన్: సారంగి, 10-10 తసద్దుక్ హుస్సేన్: 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 కె. అణ్ణామలై చెట్టియార్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 తసద్దుక్ హుస్సేన్: ఖయాల్, 2-20 కె. అణ్ణామలై చెట్టియార్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-45 ప్రసార సమాప్తి.



జోన్స్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డులో కాని, హైద్రాబాద్ ఇండియన్ మెడిసన్ బోర్డులో కాని, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండిజినస్ మెడిసన్ మద్రాసులోకాని, రిజిస్టరైన ఆయుర్వేద వైద్యులనుంచి ఆరు మాసములకుగాను జరుగబోయే "రెఫ్రిషర్ కోర్సు"లో చేరుటకు దరఖాస్తులు కోరబడు చున్నవి.

దరఖాస్తు ఫారము మరియు నియమావళినికోరు అభ్యర్థులు 50 నయాపైసలు ఏదేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానాలో "XXVII మెడికల్ - మిసలేనియస్ రిసీట్, రిజిస్టరైన ఆయుర్వేద వైద్యులు రెఫ్రిషర్ కోర్సులో చేరుటకు ఫీజు" అను హెడ్డుక్రింద చెల్లించి 25 నయాపైసలు తపాలాబిళ్ళ అంటించిన తమ స్వంత చిరునామాకల కవరును జతపరచి, ప్రిన్సిపాల్, గవర్నమెంటు ఆయుర్వేద కళాశాలా, చార్ మీనార్, హైద్రాబాద్-2 (A. P)కు పంపవలయును.

పూర్తించిన దరఖాస్తులు 12-1-1960 తేదీన కాని అంతకు ముందు కాని పై చిరునామాకు చేరునట్లు పంపుకొన వలయును.

ప్రిన్సిపాల్

గవర్నమెంట్ ఆయుర్వేద కళాశాల,

హైద్రాబాద్-A. P-2.



అత్యుత్తమమైన పనితనమునకు ప్రత్యేకముగా డిజైను చేయబడినవి

ఇండియా సూపర్

ఆల్ పర్పస్

టయర్లు



• రేయాన్ కేసింగ్ కలది, ప్రత్యేకముగా డిజైను చేయబడినది

• బరువైన షోల్డర్లు ఉండుట వలన కచ్చా రోడ్లమీద బాగుగా వెడుతుంది

• డిజైనైన సెంటర్ రైడింగ్ రిబ్ ఉండుట వలన మంచి రోడ్లమీద చాల కాలము మన్నుతుంది

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

NVT-IT. 200

కుటుంబ నియంత్రణ

పరిశోధనలకు ఫెల్లోషిప్పులు

న్యూఢిల్లీ డిసెం 20

కుటుంబ నియంత్రణకు సంబంధించిన పరిశోధనా కృషిలో 1961-62 లో అమెరికాలోను, ఐరోపా దేశాలలోనూ ఒక ఏడాదిపాటు శిక్షణ పొందడానికి ఫోర్డు ధర్మనిధి కొందరికి ఫెల్లోషిప్పులు యివ్వనున్నారు

అభ్యర్థులు భారత వైద్యమండలి పరిగణన పొందిన వైద్యశాస్త్రంలో కనీసం పట్టభద్రులై వుండాలి. పరిగణన పొందిన విశ్వవిద్యాలయంలో సాంఘిక శాస్త్రంలేక మానవజాతి శాస్త్రం, మనస్తత్వ శాస్త్రాలలో మాస్టర్సు డిగ్రీ వున్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. గ్రామ ఆరోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, వైద్య కళాశాలలు, సాంఘిక విజ్ఞాన శాఖలలో పనిచేస్తున్న వారికి కూడా ప్రాధాన్యం వుంటుంది. ప్రజారోగ్యం, సంఘ సేవలలో అభ్యర్థులు కనీసం మూడేళ్ళ పరిశోధనానుభవం కలిగివుండి, 40 సంవత్సరాలలోపు వయస్సు గలిగిన వారై వుండాలి దరఖాస్తుదారులు రాష్ట్ర ప్రభుత్వాలక్రిందగాని స్థానిక సంస్థలలోగాని, పరిగణన పొందిన శోధన, పరిశోధన సంస్థలలోగాని, ఆధికార స్వచ్ఛంద సంస్థలలోగాని పనిచేస్తున్నవారై వుండాలి.

అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములను పూర్తిచేసి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, లేక యూనియను ప్రాంతాలు లేక ఆయా సంస్థల అధిపతుల ద్వారా పంపాలి నిర్ణీత దరఖాస్తు ఫారాలు ఆయా సంస్థలనుంచిగాని, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ శాఖానుంచిగాని పొందవచ్చును. అభ్యర్థులు దరఖాస్తు ఫారముల కొరకు వ్రాసేటప్పుడు తమ అర్హతను, అనుభవం తెలియజేయాలి. దరఖాస్తులు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖకు 1961 జనవరి 31 వ తేదీలోగా చేరాలి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం, 9 30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-3: తిరుప్పావై: 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఇ. వెంకటేశ్వర్లు: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8.30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (హైద్రాబాదు నుండి రిలే). 1-00 ఇ. వెంకటేశ్వర్లు: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి

3-30 ద్వారం వెంకటస్వామి నాయుడు, వయోలిన్, 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4 15 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఫిల్ము సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 సంగీత నాటక గీతాలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నాగార్జున సాగరం



నాగార్జున సాగరు డాము వద్ద పని



నాగార్జున సాగరం యెడమ కాలవ సొరంగం

(4 వ పేజీ తరువాయి)

కాలవ 108 మైళ్లు, చిన్న కాల్వలతో సహా పూర్తవుతుంది. నిడమనూరు, దేవులపల్లి, చిన పాలేరు, మూసీ ఆక్విడక్టులుగూడా నిర్మించటము అయిపోతుంది.

మొదట్నించీ పంచవర్ష ప్రణాళికల వల్ల ఒక ముఖ్య ఫలితం దేశంలో ఉద్యోగావకాశాలు వృద్ధి చేయటమని అంటున్నాము. నాగార్జున సాగరం యీ విషయంలో యిప్పటికే చాలా తోడ్పడింది. నిజానికి ఇప్పటి యాంత్రిక యుగంలో ఏ పెద్ద ఇంజనీరింగు పథకంలోను ఇంతమంది మనుష్య బలాన్ని ఉపయోగించలేదు. ఒక్క డాము వద్దనే నిపుణులైన పనివారు 4000 మందికీ, ఇతరులు 40000 మందికీ పని దొరుకుతుంది. కాలవల త్రవ్వకంలో 6509 నిపుణులకూ, 70000 ఇతరులకు పని దొరుకుతుంది. ప్రాజెక్టుకయ్యే మొత్తము ఖర్చులో 40 శాతం పని వారి జీతములకే కేటాయించబడ్డది. ఇంతమందికి పని కల్పించడంవల్ల మరొక ప్రయోజనము యేమిటంటే యంత్రాల కొనుగోలు చాలా వరకు తగ్గి, విదేశ మారకంలో ఆదా అవుతున్నది. పూర్తిగా మన దేశపు ఇంజనీర్ల చేతనే నడపబడుతున్న గొప్ప బహుళార్థ సాధక ప్రాజెక్టుగూడా యిదే.

నాగార్జున సాగరం నిర్మాణము పూర్తయిన తర్వాత 22 లక్షల యెకరాల భూమికి నీరు లభిస్తుంది. దీనివల్ల ఇప్పుడు చాలావరకు నిరుపయోగకరముగావున్న ప్రాంతాలలో ఏటేటా 12 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పండించటానికి వీలు కలుగుతుంది. మన దేశంలోని ప్రాజెక్టులన్నింటిలో సాగులోకి వచ్చే ప్రతి యెకరానికి అయ్యే ఖర్చు లెక్క చూస్తే నాగార్జున సాగరమే అన్నిటికంటె తక్కువ ఖర్చుతో తయారవుతున్నది. నీటి పారుదల సౌకర్యమే కాకుండా విద్యుచ్ఛక్తికూడా ఉత్పన్నం కావటం వల్ల పరిశ్రమాభివృద్ధికి దోహదం లభిస్తుంది. అప్పుడే యీ ప్రాజెక్టు ప్రాంతంలో ప్రారంభించదలచిన చిన్న తరహా పరిశ్రమల, కుటీర పరిశ్రమలను గూర్చి పథకాలు తయారైనవి. రోడ్లు నిర్మాణంగూడ విరివిగా జరుగుతుంది. గ్రామ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసే కార్యక్రమంగూడా మూడవ ప్రణాళికా కాలంలో జరుగుతుంది. పశువుల పెంచకం కొరకు మూడవ ప్రణాళిక క్రింద రు. 40 లక్షలైనా ఖర్చు చేయవలెనని సూచించబడ్డది. ఆడవులు, మత్స్య సంపద మొదలైనవాటికికూడా యిదే మాదిరి పథకాలు తయారు కాగలవు.

రాజేంద్ర నగర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయం

అమెరికన్ నిపుణుల సహకారంతో రూపొందించబడుతున్న పథకం

హైద్రాబాద్, డిసెంబర్ 20

రుద్రపూరు(ఉత్తరప్రదేశ్)లోతొలి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవంజరిగికొన్ని వారాలైన నిండక ముందే ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదులో 11 మైళ్ళదూరాన ఉన్న రాజేంద్రనగర్ లో మరొక వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపనకు పథకాలు పూర్తిచేయబడుతున్నవి.

రాజేంద్రనగర్ లో ఇప్పటికే వ్యవసాయ పరిశోధన, శిక్షణ కేంద్రాలు ఉన్నవి. అమెరికా లాండ్‌గ్రాంట్ కాలేజి నమూనాలో అక్కడ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించటానికి పెద్దశ్రమఅక్కరలేదనిభావించబడుతున్నది. అమెరికా ప్రభుత్వ సహాయ పథకంక్రింద వచ్చిన అమెరికన్ నిపుణుల సహకారంతో పథకాలు పూర్తిచేయబడుతున్నవి.

రాజేంద్రనగర్ గ్రామీణప్రాంతంలో నిది. దీనికి విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా, కమ్యూనికేషన్ల సౌకర్యాలు తగినంతగా ఉన్నవి. ఇక్కడి 2 వేల ఎకరాల భారీ వ్యవసాయ క్షేత్రం పరిశోధనకు పశుపోషణకు, పాడి కేంద్రాలకు, సమాజ వికాస శాఖ అభ్యర్థుల శిక్షణ కేంద్రాలకు బాగా సరిపోతుంది,

పోతే ఇప్పుడుఒక వ్యవసాయకళాశాలకూడా హాస్టలుసదుపాయాలతోఅక్కడపనిచేస్తున్నది. ఈ కళాశాలతోపాటు ఇంకా మూడు కాలేజీలు ఇప్పుడు స్థాపించబోయే వ్యవసాయ విశ్వవిద్యాలయానికిఅధీనసంస్థలుగా ఉంటవి. పశువైద్యశాస్త్రములో పశుపోషణలో రెండుసంవత్సరాల శిక్షణ ఇవ్వగల ఒక పాఠశాల కూడా నిర్మాణమవుతున్నది.

ఈవిశ్వవిద్యాలయంలో వ్యవసాయ, ఇంజనీరింగు, టెక్నాలజీకి, గృహశాస్త్రానికి మరిరెండు కళాశాలలు స్థాపించటానికి ఈనిపుణులు యోచిస్తున్నారు. వీటిస్థాపనతో వ్యవసాయ విశ్వవిద్యాలయ కార్యక్రమం సమగ్రమవుతుంది

ఈ విశ్వవిద్యాలయానికి ఒకప్రత్యేక మేనేజిమెంటు బోర్డు. ఒక వైస్ ఛాన్సలర్, డీన్లు, బోధన, పరిశోధన, విస్తరణ డైరెక్టర్లు ఉంటారు.

ఈసంస్థస్థాపనకు ఇలినాయ్‌యూనివర్సిటీ డీన్ హెచ్. డబ్ల్యు. హెన్నా ఒక బ్లూ ప్రింటు తయారు చేశారు.

శ్రీ పృథ్వీరాజ్ (మాజీ వ్యవసాయ డైరెక్టర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనలో సహాయం చేయటానికిఅమెరికామంచి ఒకఅడ్మినిస్ట్రేటరును రప్పించవలసిందిగా సూచించారు

ఈ బహుళార్థ సాధక వ్యవసాయ విశ్వవిద్యాలయం భారత దేశానికి ధాన్యాగారంగా పరిగణన పొందిన ఆంధ్రప్రదేశ్‌కు ఎంతైనా ఉపకరించగలదని భావించబడుతున్నది.

పూరీలో గోవింద ఏకాదశి ఉత్సవం

హైద్రాబాద్, డిసెం 20

ఒరిస్సా రాష్ట్రంలోని పూరీలో గోవింద ఏకాదశి ఉత్సవం 1961 ఫిబ్రవరి 27వ తేదీన జరుగుతుంది. ఈ ఉత్సవాన్ని చూడడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళగోరే యాత్రికులందరూ, ప్రాంత ప్రజారోగ్యశాఖ సిబ్బందిచేత కలరా నిరోధక టీకాలు వేయించుకొని ఆ విషయాన్ని ధృవపరచు సర్టిఫికెట్లు పొందవలసిందిగా కోరడమైనది. సర్టిఫికెట్లను ఉచితంగానే జారీచేస్తారు. యాత్రాస్థలంలో ఎట్టి ఇబ్బంది జరుగకుండా వుండడానికై ఇలా చేయడం అవసరం.

గద్వాల అలంపురం తాలూకాలలో క్షామం

ప్రభుత్వం కర్తవ్యం నిర్వహించాలని శ్రీ సత్యారెడ్డి విజ్ఞప్తి

(మా. వి.)

గద్వాల, డిసెం 20

గద్వాల శాసనసభ్యులు శ్రీ ధర్మవరం సత్యారెడ్డి యీ క్రింది పత్రికా ప్రకటన చేయుచున్నారు:

గద్వాల, అలంపురం తాలూకా ప్రాంతాలలోని దుర్భర క్షామపరిస్థితులనుగురించి సవిస్తరంగా యిప్పటికి అనేక పర్యాయములుప్రభుత్వమునకు నివేదింప బడినది కాని, అవునని కాని కాదనికాని, ఏలాటి నివారకప్రక్రియ లయినా ప్రభుత్వంనుండి ఇంతవరకూ కానరాక పోవడం ఆశ్చర్యకరం.

ఇపుడేకాక, గతకు పూర్వం ఒక దశాబ్దం క్రితం యీ తాలూకాలలో కొంత అతివర్షాలవలన, కొంత వర్షాభావంవలన రైతాంగము పూర్తిగా కొడు గరచియుండి, దానినుండి ఇంకా తేరుకొని బయటపడనేలేదు.

క్రిమేణా దిగజారిపోయిన అతి విషాదకరంగా తయారయిన పరిస్థితులను అప్పటికి రెవెన్యూమంత్రి కీ. శే. కళా వెంకట్రావుగారు స్వయముగా పరిశీలించి, అంగీకరించి 1959-60లకు భూమిశిస్తునూ తదితర ములయిన బకాయి వసూళ్లకు రిమిషన్ దయచేసినారు.

కాని ఈసంవత్సరం పరిస్థితి చూస్తే యింతవరకెన్నడింతగా దిగజారి ఉండలేదని తెలియగలదు. ఈ ప్రాంతములందలి అన్ని ప్రజాసంస్థలూ జిల్లాకు సమితులూ జిల్లా జిల్లాకు సమితికూడా యేకకంఠముగా ఈ యథార్థమును నివేదించి యున్నవి.

ఇటీవల పదిరోజుల నా పర్యటనలో చూచినగ్రామాల పరిస్థితులు వర్ణించరానివిగా వున్నవి. సామాన్య ప్రజలు కూటికే కటకట లాడుచున్నారు. సంసారములవరకు తిండి గింజలయినా వారికి కండలేదు.

ఇంతవరకు ప్రభుత్వము ఈ సంకట పరిస్థితులనుండి విమోచనమార్గములు, సహాయ కార్యక్రమాలు ఇతర ఆంధ్రప్రాంతాల మాదిరిగిగనే ఆరంభించకపోవడం విచారణీయాంశము.

పైగా గోరుచెట్టుమీదసంపెటపోటు మాదిరిగా రెవెన్యూ అధికారుల రెవెన్యూ వసూళ్ళ ఆరంభము ఆరంభింపచేయించడం బాధాకరంగా యున్నది.

అందునుంచి ఆంధ్రప్రభుత్వం యీ విషయ ప్రాముఖ్యము దృష్టితో నైనా స్థానిక అధికారులకు ఈ అన్ని రకాల వసూళ్ళను ఆపుదల చేయవలసిందిగా తక్షణమే ఉత్తర్వులుపంపుతూ అదుపులోకి తేకుంటే తర్వాత కడుపుకాలిన సామాన్య బీదవర్గజనీకపు ఆపాయిత్యములకు బాధ్యతీయగలదని నా పర్యటనానుభవముపై గట్టిగాచెప్ప సాహసించుచున్నాను.

మెసర్స్ కల్పసూర్యనారాయణ ఎగ్జిబిట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసెంబర్ 20

(క్వింటల్ ధరలు)

నానకరాలు	48-00 51-00
గర్కలు	40-00 42-00
పాలకుర్కులు	45-00 49-00
24 సంబిర్లు	63 40 65 00
బంగారుసీగెలు	60-50 65-50
గుజ్జలు	49 00 51 50
గొట్టెబియ్యం	38-50 42-00
కుసుమబియ్యం	57-00 58-00
దొడ్డబియ్యం	45-00 47-50
వెంకట్రాయ్ కొ.	50-00 52-00
సాంబర్లు	6 -00 65-00
కొత్తసాంబర్లు	50-00 52-70
నూకలు	80-00 41-00
వరంగల్ సాం. పా.	71-00 72 00
జన్నిగోధుమలు	65-00 70-00
కుస్మలు	60-00 64-00
కందులు పెద్దవి	89 00 89-50
కందులు చిన్నవి	88-00 93-00
మినుములు	47-00 48-00
శెనగలు	42-00 47-50
తెల్లం కొ.	88-00 45 00
పెసళ్ళు కొ.	41-00 46-00
తెల్లశొన్నలు	45-00 47-00
పచ్చశొన్నలు	83-50 85-00
మిరపకాయలు	120-00 175-00
పసుపు	108 00 108-00
ఉల్లిగడ్డ కొ.	20 00 25-00
చింతపండు కొ.	50-00 85-00
నల్లవులవలు	33-50 35-00
తెల్లనువ్వులు	123-00 137-00
సద్దలు	38 00 4 -00
పెద్ద కందిపప్పు	65-00 68-00
చిన్న కందిపప్పు	60-00 63-00
శెనగపప్పు	61-00 63-00
పెసరపప్పు	65-00 70-00
మినుపపప్పు	70-00 72-00
ఆముదాలు	68-00 69-00
లంకపిండి	41-97 42-87
ఇలాతిదాన పిండి	70-00 74-50
యెర్రనువ్వులు	122-00 125-00
యెర్ర బొబ్బర్లు	49-00 51-00
అల్లం	50-00 60-00
యెల్లిగడ్డ	45-00 60-00
పల్కునూనె	19-12 19-25
ధనియాలు	78.00 95-00
శర్కరిగోధుమలు	68-00 71 00
లంకపప్పులు	89-00 40- 0
యెర్రగోధుమలు	48-50 50 00
పత్తిగింజలు	34.88 35-72
శర్కరీలు	68-00 60-00
లంకపప్పు	87-51 89-90

ఈ ధరలు యీరోజు అయిన ధరలు వ్రాయించాము గిట్టినవరుకులు పంపచ్చును; తెప్పించుటకో వచ్చును.

వెండి, బంగారు ధరలు

సిద్ధ. ఎర్ బజారు. ఫోన్ నెం. 4830

హైద్రాబాద్, సెప్టెంబర్ 21

బంగారం	153 75
అశోక్ రూపులు	188-50
సవరను	100.0
వెండి 2.6 తూ:	226-00
పల్లతు	2-28

నేటి రాత్రి నేటి రాత్రి

అంజలీ పిక్చర్స్:

ఋణానుబంధం

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ, గుమ్మడి, సూర్యకాంతం.

కమల్

హైద్రాబాదు

ఆటలు: 2-30, 6-0, 9-30.

ప్యారడైజ్

సికింద్రాబాదు.

ఆటలు: 6-00 మరియు 9-30.

— ఈస్టుఇండియా విడుదల

Trupix.

6 వ సంయుక్త వారము

రిపబ్లిక్ ఫిల్మ్స్

కోహినూర్

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, కుమ్‌కుమ్.

అశోక్ హైద్రాబాద్

ఆటలు: 6-15, 9. 5 గం:

జమ్‌ఖుద్ మహల్

హైద్రాబాద్

అజంతా సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-00, 6- 5 9-45.

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

నైజాంలో, భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్‌చే విడుదల.

నేడు

మంత్రి రాఫిల్మ్స్:

చివరకు మిగిలేది

తెలుగు

సాగర్

హైద్రాబాదు

ఆటలు: 6-00 9-30.

—విజయ విడుదల

(Trupix)

4 వ సంయుక్త వారము.

కృష్ణా పిక్చర్సు

దేసింగురాజు కథ

దీపక్ మహల్ హైద్రాబాద్.

రాజేశ్వర్ సికింద్రాబాదు

ఆటలు: 6-15 మరియు 9-30 గం:

శ్రీనివాస్ పిక్చర్ ప్యాలస్ వరంగల్

(Trupix) —శ్రీ ఫిలింస్ రిలీజ్.

5 వ సంయుక్త వారము:

విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

తా: కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి

రాహత్ మహీదాబాదు

చిత్ర సికింద్రాబాదు.

& లక్ష్మి వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం:

—పూర్ణా రిలీజ్.

20 వ సంయుక్త వారము

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

ప్యాలెస్ హైద్రాబాదు

నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-45 గం:

మరియు ముఖ్యమైన జిల్లా కేంద్రములలో.

(Bahar) —కెమినీ విడుదల.

మేలురకము కొనండి

చార్ మినార్ బ్రాండ్ సుగర్

మేలురకము, అమితమైనతీపి, అతిచౌక.
తయారు చేయువారు.

బి. కిషన్‌లాల్ ఖాండ్‌సారి సుగర్‌మిల్

ఆఫీసు: ఉస్మాన్‌గంజ్ హైద్రాబాద్- ఆం-ప్ర. ఫోన్: 4938
ఫ్యాక్టరీ: మోస్రారోడ్ నిజామాబాద్- ఆం-ప్ర. ఫోన్ 177.

స్టాకిస్టు:- మహింద్రర్ సింగ్
ముక్త్యార్‌గంజ్ హైద్రాబాద్-1. ఫోన్: 4628

A. A.

కమిషనర్ కార్యాలయము,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

అమ్మకపు ప్రకటన

కార్పొరేషన్‌కు సంబంధించి దిగువ పేర్కొనబడిన రకముల ఖాళీ గోనెసంచులు కమీషనర్ కార్యాలయము, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషనునందు 23-12-1960 ఉ॥ 11-30 గం॥ బహిరంగ వేలములో విక్రయించబడును.

1.	బియ్యపు గోనెసంచులు ఖాళీవి,	2 మణుగులు పట్టునవి	4,000
2.	,, ,, ,,	,,	1,500
3.	,, ,, ,,	100 శేర్లు పట్టునవి	300
4.	గోధుమల గోనెసంచులు ఖాళీవి	(110) శేర్లు పట్టునవి	12.000
5.	చక్కెర గోనెసంచులు ఖాళీవి	(110) ,, ,,	1,500

పాట పాడదలచినవారు వేలంలో పాల్గొనేముందు రు. 500/- డిపాజిట్ కట్టవలెను. వేలమునకు సంబంధించిన యితర వివరములను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క కమీషనర్ కార్యాలయములో పనిరోజులలో పొందవచ్చును.

ఖాళీ సంచులు సుల్తాన్‌బజార్‌లో నూతనముగా కట్టబడిన మల్గీలయందు తనిఖీ చేసుకోవచ్చును.

ఆఫీసర్ ఇన్‌ఛార్జి,
చౌకధరల దుకాణములు,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

మేడ్చల్ వెనుకబడిన వర్గాల కాంగ్రెసు సమావేశము

మేడ్చల్, డిసెం 20

ఈమధ్య జరిగిన మేడ్చల్ వెనుకబడిన వర్గాల కాంగ్రెసు సమావేశములో ఉపన్యసించుచూ తెలంగాణా వెనుకబడిన వర్గాల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాటం లక్ష్మీనారాయణగారు, ఈవర్గాల వారంతా కాంగ్రెసు అండలోచేరి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు సర్వవిధముల సహకారము ఇస్తేనే ఈపీడిత వర్గాలవారి దారిద్ర్య నిర్మూలనకు ఒక మార్గము లభించగలదని ఉద్బోధించినారు. ఈ సమావేశమునకు హైద్రాబాదు జిల్లా వెనుకబడిన వర్గాల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నర్సింగ్‌రావు అధ్యక్షత వహించినారు.

శ్రీ లక్ష్మీనారాయణ ఇంకా ఇలా అన్నారు: "వందల వేల సంవత్సరముల నుండి కోటానుకోట్ల ఈ పీడిత ప్రజానీకముపై ఒక అరడజనుకులాలు నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం చేస్తూ వచ్చినది. నేను గూడా ఈ పీడవర్గాల వాంఛ లేమిటో, కోరిక లేమిటో తెలుసుకోకుండా పై వర్గాలవారు నిర్దాక్షిణ్యత చూపినట్టు అయితే మన యొక్క ప్రజాస్వామ్యంవక్రమార్గాన పడుటమేగాకుండా ఈ వెనుకబడిన వర్గాలలో అశాంతి ప్రబల్మి తద్వారా దేశభవిష్యత్తు తలక్రిందులు కాగలదని నా అనుమానం." కేంద్ర ప్రభుత్వము కేంద్ర ఉద్యోగాలలో వెనుకబడిన వర్గాల కొరకు ఇచ్చిన రిజర్వేషన్ ఇచ్చినది. ఈ మధ్య తీసివేసి చాలా అన్యాయము చేసినది.

ఈ అన్యాయానికి వ్యతిరేకముగా వెనుకబడిన వర్గాలవారంతా పోరాడవలయును అని వారన్నారు.

ఈ సమావేశములో శ్రీ విరామారావు ఎం.ఎల్.ఏ. శ్రీ బి. వెంకటస్వామి, శ్రీ బి. వెంకటేశం, శ్రీ ఇ. కూచయ్యగార్లు కూడా ఉపన్యసించారు. తర్వాత తాలూకా మేడ్చల్ వెనుకబడిన వర్గాల కాంగ్రెసుకు శ్రీ జగదీశ్వరయ్య అధ్యక్షులుగా, శ్రీ సంకూరు బాలయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ బి. వెంకటేశం, యాదవ శ్రీ సల్లా నర్సింహ కార్యదర్శులుగా, డాక్టరు నారాయణస్వామి కోశాధ్యక్షులుగా ఎన్నికైనారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, డిశంబరు 20

ప్రారంభం	32	36
ముగింపు	32	39

డాక్టర్లు నిర్బంధంగా సైన్యంలో పనిచేయాలి

ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని ఆరోగ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెంబరు 20

రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులోని అసిస్టెంట్ సర్జన్ హోదాలోని డాక్టర్లను మూడేండ్ల పాటు సైన్యంలో పనిచేసేటట్లు పంపాలనే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజు నేడు విలేఖర్లకు చెప్పారు.

ఈ ప్రతిపాదనను సైనికాధికారులు అంగీకరించారని కూడా ఆయన వెల్లడించారు.

కొంతకాలమైన తరువాత రాష్ట్ర ప్రభుత్వంలోని అసిస్టెంట్ సర్జన్లకు సైన్యంలో సర్వీసును నిర్బంధంచేయాలనే భావంతో యీఅంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

సైన్యంలో పనిచేయడానికిస్వచ్ఛందంగా ముందుకువచ్చే అసిస్టెంట్ సర్జనులకు ప్రాధాన్యతనిచ్చే విషయమై ప్రాధాన్యముయిచ్చి వారిని ఆకర్షించాలని సంకల్పించబడుతున్నదన్నారు. మూడేండ్లు సైన్యములో పనిచేసిన డాక్టర్లకు డబుల్ ఇంక్రిమెంట్లుయివ్వబడుతాయి. మూడేండ్లపాటు సైన్యములో సర్వీసును రాష్ట్రప్రభుత్వంలో ఆరేండ్ల సర్వీసుగా పరిగణిస్తామని ఆయనన్నారు.

వైద్య విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ నిర్బంధం

వచ్చేవిద్యా సంవత్సరంనుండిరాష్ట్రములోని వైద్యకళాశాలల విద్యార్థులందరికీ ఎన్.సి.సి. శిక్షణ నిర్బంధం చేయబడుతుందని కూడా శ్రీపి.వి.జి. రాజు అన్నారు.

ఇకముందు ఎన్. సి. సి. శిక్షణకు అర్హులైన వారికేవైద్య కళాశాలల్లో ప్రవేశం పరిమితం చేయబడుతుంది.

వచ్చేవిద్యా సంవత్సరంనుండిసైనిక లేక ఎన్.సి.సి. అధికారులకు వైద్యకళాశాలల విద్యార్థుల ఎంపికలో భాగస్వామ్యం కల్పించాలనికూడా సంకల్పించబడుతున్నదన్నారు.

వైద్య విద్యార్థులు పొందిన ఎన్.సి.సి. శిక్షణ వలన వారు సైన్యంలో పనిచేసేటప్పుడు తేలికగా ఉంటుందన్నారు.

ఘట్కేశ్వర్‌లో యాదవుల సమావేశము

ఘట్కేశ్వర్, డిసెం 20

ది॥ 18.12-60 న ఘట్కేశ్వర్ గ్రామమునందు, యాదవ మహాజన సమాజ, ఉపాధ్యక్షులు మరియు హైద్రాబాదు పురపాలక సంఘ సభ్యులగు శ్రీ జి. మహేందర్ జీ యాదవ గారి అధ్యక్షతన రాంపల్లి, రామారం సోమారం, ఇస్మయిల్ ఖాన్ గూడెం, కరీంగూడెం, మరిపల్లి గూడెం, పోగులగూడెం, వెంకిర్యాల, కొత్లాముల, జంలాపేట్, సినంగారం, ఆంజాపురం, కొండాపురం, ఘట్కేశ్వరం, వెంకటాపురం, ఏదులబాద, రాయిరాల, (17) గ్రామాల యాదవులు, దాదాపు 3.0 మంది సమావేశమై, సామాజిక, ఆర్థిక, ఉన్నతికై చర్చించుకొని, ముందు కార్యక్రమము జరుపుటకై, శ్రీ యల్. యాదమల్లయ్య, దాసరి బాలయ్య, యాదవగార్లు అధ్యక్ష ఉపాధ్యక్షులుగా, మరియు శ్రీ ఎ. వీరేశం యాదవ, కార్యదర్శిగా ఘట్కేశ్వర పట్టికి, యాదవ మహాజన సమాజ, శాఖ స్థాపించుకొనిరి. ఘట్కేశ్వర గ్రామనివాసి కీ॥ శే॥ లంబా హనుమంతు యాదవగారి 16 వ తేదీ హశ్రాద్ధమరలచానికి సమావేశమందు సంతాప తీర్మానముచేసి, అతని కుటుంబమునకు సానుభూతి తెలిపిరి. ఇట్టి సమావేశములో శ్రీ పోలం వీరయ్య గిర్మాబాషయ్య, సి వీరప్ప, జి గండయ్య, గట్టయ్య, సత్యనారాయణ, దాసరి బాలయ్య, యాద మల్లయ్య, మ్యాకల సత్తయ్య, గడ్డం మల్లయ్య యాదవగార్లు, మరియు శ్రీ జి మహేందర్ గారు, ఉపన్యసించుచు బంచరాయి భూములు, మేకలు, గొల్లెలు, మేయుఅడవులు గరిష్ఠ ధరకు ప్రభుత్వముతో పొందుట, ఉన్ని సహకార సంఘము, పాలసహకార సంఘములు స్థాపించుకొని, మన ఆర్థికాభివృద్ధికి తీవ్రప్రయత్నము చేయవలెననియు, మన పిల్లలకు విద్యాభివృద్ధి కల్గించవలెనని నొక్కి చెప్పిరి. "గాయిరాన్ భూములు" ప్రభుత్వాను మతి పొందక, అక్రమముగా దున్నుకొను వారిని ప్రభుత్వము అరికట్టి, యికముందు యిటువంటి అక్రమ చర్యలు జరుగకుండ, తగినచర్యలు తీసుకొనవలెనని ప్రభుత్వమును కోరుచు సభవారు తీర్మానించిరి.

కుటుంబ నియంత్రణ అమలుకుశాసనం

ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ రాజు

హైద్రాబాద్, డిసెం 20

ఒక "సాంఘిక శాసనం" ద్వారా కుటుంబ నియంత్రణను అమలు జరపాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి రాజు నేడు విలేఖర్లకు చెప్పారు.

పిల్లల జననంపై పన్నువేయడం లేక, తలితండ్రులకు శిక్షవేయడం జరగదని ఆయనన్నారు. ఆరోగ్య శాఖలో ప్రత్యేకం కుటుంబనియంత్రణకు ఒక విభాగం ఏర్పాటు చేయబడి ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను నియమించబడినదని ఆయనన్నారు. స్టెరిలైజేషన్ చేయించుకోడానికి ముందుకు వచ్చిన వారికి బహుమతులివ్వడానికి కూడ మంత్రి సుముఖత్వం వెలిబుచ్చలేదు.

శతవృద్ధుల దేశం, ఆర్మీనియా

మాస్కో, డిసెంబరు 20

ఆర్మీనియాలో నేడు 8 సంవత్సరాలకుమించిన వయస్సు గలవారు 17,000 మంది ఉన్నారని ఆర్మీనియా రిపబ్లిక్ ఆరోగ్యశాఖ ప్రకటించిన సంఖ్యావివరాలబట్టి తెలుస్తున్నది.

అనగా ఆర్మీనియన్లలో ప్రతి వందమందిలో ఒకరు 80 సంవత్సరాల వయస్సుకు మించిన వారన్నమాట. 100-135 సంవత్సరాల వయస్సుగల వారు 5,000 మంది ఉన్నారు. ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలో దీర్ఘాయుష్మంతులు యెక్కువగా ఉన్నారని యీవివరాల ద్వారా తెలియవస్తున్నది.

లావోస్ కమిషన్‌ను సమావేశ పరచాలి

ఉత్తర వియత్‌నాం అభ్యర్థన

కొత్తఢిల్లీ డిసెం 20

లావోస్ పైగల అంతర్జాతీయ కమిషన్‌నుపునరుద్ధరించ వలసిందిగా ఉత్తర వియత్‌నామ్ కోరినది. 1954లో కుదిరిన జెనివా ఒప్పందాన్ని అనుసరించి ఈ కమిషన్ ఏర్పరచ బడినది. ప్రస్తుతం లావోస్ పరిస్థితి ఉపద్రవకరంగా పొరుగు రాజ్యమైన తనకు హానికలిగించే విధంగా పరిణమించిన దని అందువల్ల లావోస్ వ్యవహారాల చక్కబెట్టడానికై ఈ కమిషన్ తిరిగి సమావేశం కావాలని ఉత్తరవియాత్‌నామ్ కోరుతున్నది. లావోస్ ఘర్షణ విస్తృతమై సీటో రాజ్యాలు దీనిలో జోక్యం కల్గించుకునే అవకాశం ఉన్నదని ఈ రాజ్యం అభిప్రాయ పడుతున్నది.

సూరేళ్ళకొకసారి వచ్చే గోవిందద్వాదశి

పూరీవద్ద రైల్వే ఏర్పాట్లు చేయబడతాయని రైల్వేల ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 20

సూరేళ్ళకొక పర్యాయం వచ్చే గోవిందద్వాదశి సందర్భాన ఈ సారి పూరీలో తీర్థస్నానానికి బయలుదేరే యాత్రికులకోసం తగు రైలు ప్రయాణసౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి పంపిందనీ, ఈ పర్వ సందర్భంలో 10 లక్షలమంది పైచిల్కు యాత్రీకులు పూరీకి వెళ్ళగలరని తమ అంచనా అని, ఈ తీర్థప్రజకు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి తాము ముందుగానే తగుచర్యలు తీసుకోదలచామని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి లోకసభలో ప్రశ్నల సమయంలో వెల్లడించారు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, రైలుపెట్టెలు, ఇంజన్లు, ఎన్నిలభ్యం అవుతాయి? రైలు మార్గాలపై ఎన్ని రైళ్ళను నడపడానికి అవకాశం ఉంటుంది? ఈ మొదలైన విషయాల దృష్ట్యా అదనముగా వీలైనంత మందికి మామూలు రైళ్ళలోను, ప్రత్యేక రైళ్ళలోను ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటుచేయడానికి ప్రయత్నం జరుగుతుందనీ, ఆయా స్టేషన్లలో అదనపు పారిశుద్ధ్యపు ఏర్పాట్లు, బుకింగు సౌకర్యాలు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయబడగలవనీ. ఉపమంత్రి చెప్పారు. శ్రీ చింతామణి పాణిగ్రాహి, డాక్టరు సామంతసింహార్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ శ్రీ రామస్వామి పై సమాచారం తెలియజేశారు.

వర్తమాన వార్తలు

కింగ్‌కోఠీపరిసరాలలో నిషేధాజ్ఞలు

నిజాం స్వంత ఎస్టేటు మాజీ ఉద్యోగులు, కింగ్‌కోఠీ భవనం వరకు ఊరేగింపు జరుపదలిచినట్లు విశ్వసనీయంగా తెలిసినందువల్లనూ, ఇటువంటి చర్యల మూలముగా ప్రశాంతతకు అంతరాయంకలిగే అవకాశం వున్నందువల్లను, హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాల పోలీసు కమీషనరు, హైద్రాబాదులోని కింగ్‌కోఠి భవనానికి చుట్టూరా అరమైలు లోపుగా డిసెంబర్ 20 వ తేదీ ఉదయం 6 గంటలు మొదలు 26 వ తేదీ అర్ధరాత్రివరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంచుతున్నారు.

హైద్రాబాద్ జిల్లా పశుప్రదర్శనం

మహరబ్ ఖాన్ గూడా, పెండ్లిమడుగు గ్రామపశువులకు బహుమతులు

వికారాబాద్, డిసెం 20

హైద్రాబాద్ జిల్లా పశుప్రదర్శనం, డిసెంబరు 17, 18వ తేదీలలో వికారాబాదులో జరిగింది. వివిధజాతులకు చెందిన సుమారు 600 పశువులు ప్రదర్శనంలో ఉంచబడినవి. ఏడుగురు స్థానిక పశుపెంపకందార్లతో కూడుకున్న కమిటీ పశువులను పరిశీలించి ఉత్తమమైనవాటిని ఎన్నిక చేసింది. ప్రారంభోత్సవసభకు జిల్లాకలెక్టరు అధ్యక్షతవహించారు.

అలంపల్లి కాపురస్తుడు, పశుపెంపకందారు అయిన 63 సంవత్సరాల వృద్ధుడు శ్రీ ఎల్. రంగారెడ్డి ప్రదర్శనాన్ని ప్రారంభించారు. జిల్లాకలక్టరు తమ ప్రారంభోపన్యాసంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రైతాంగానికీ, పశుగణానికీగల ప్రాముఖ్యమును నొక్కి చెప్పారు. ఉపానువర్తి సాగుబడిరైతుల స్వీయానుభవాన్నిబట్టి కృషిమేరా ఏవిధంగా ప్రాచుర్యంపొందుతున్నది ఆయన వివరించారు. మొదటవికారాబాదు పంచాయతీ సమితి అధ్యక్షుడు అతిథులకు స్వాగతం చెప్పారు. బహుమతి ప్రదానోత్సవం 18 వ తేదీ సాయంత్రం కలెక్టరు అధ్యక్షతన జరిగింది జిల్లాపరిషత్తు అధ్యక్షుడు బహుమతులు పంచిపెట్టారు. ఈ సందర్భములో ప్రసంగిస్తూ మొదటశాలూకా స్థాయిలో పశు ప్రదర్శనలు జరిపి వాటిలో ఉత్తమమైనవిగా ఎన్నిక చేయబడిన పశువులను జిల్లాస్థాయి ప్రదర్శనలో ప్రదర్శించాలని ఆయన సూచించారు.

ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్న వారికి ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వబడినవి. మహరబ్ ఖాన్ గూడ కాపురస్తుడు శ్రీ లక్ష్మారెడ్డికి రెండు వెండి రోలింగ్ కప్పులు లభించినవి ప్రదర్శనలోకెల్లా ఉత్తమ "పశువు"గానూ, ఉత్తమ "ఎద్దు"గాను యీయన పశువు నిర్ణయింపబడింది. ఇదేఎద్దుకు క్రిందటిసారి పర్గిలో జరిగిన ప్రదర్శనంలోకూడా యీ బహుమతులు లభించినవి. పెండ్లిమడుగు కాపురస్తుడు శ్రీచిట్టెం వీరారెడ్డికి మరో వెండి రోలింగ్‌కప్పు లభించింది. ఉత్తమ ఎడ్లజతకు ఉద్దేశింపబడిన వెండి రోలింగ్ షీల్డు వికారాబాదు కాపురస్తుడు శ్రీ ముద్దా మల్లప్పకు లభించింది. క్రిందటి పర్యాయం కూడా యీయనకు యీషీల్డు లభించింది.

స్త్రీల ఉన్నత విద్యాభివృద్ధికి సర్వత్రా కృషి

జరగాలని శ్రీమతి దుర్గాబాయ్ ఉద్బోధ

హైద్రాబాద్, డిసెం 20

స్త్రీ విద్య జాతీయ కౌన్సిల్ అధ్యక్షురాలు, కేంద్ర సంఘ సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు అయిన శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ నిన్న రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల లేబరేటరీల విస్తరణ (భవనాల)కు ప్రారంభోత్సవం చేస్తూ స్త్రీలలో ఉన్నత విద్యా వ్యాప్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వవిధాల ప్రయత్నించాలన్నారు. దేశములో ప్రాథమిక, సెకండరీ, కళాశాల దశలలో విద్య స్త్రీ పురుషులిరువురిలో తక్కువే అయినా స్త్రీలలో మరీ అధ్వాన్నంగా ఉందన్నారు.

చదువు కొన్న స్త్రీ పురుషులలోని వ్యత్యాసాన్ని వివరించి, తృతీయ ప్రణాళికలో లక్షలాది ఉపాధ్యాయులు, డాక్టర్లు, నర్సులు, సంఘసేవ కార్యకర్తలు మున్నగు పదవులకు స్త్రీలు లభిస్తేనే అనుకొన్న ప్రణాళికా లక్ష్యాలు నెరవేరగలవన్నారు.

తృతీయ ప్రణాళికలో సంకల్పించబడిన విద్యా పథకాల వివరాల్ని ఆమె పేర్కొని ప్రయివేటు విద్యా సంస్థల కృషికి ప్రభుత్వం సహాయం చేయాలన్నారు. గత మూడు దశాబ్దాలుగా హైద్రాబాద్ మహిళా విద్యా సంఘం చేస్తున్న కృషిని అభినందించారు. సంఘం 2000 మంది బాలికలున్న హైస్కూలును, 500 మంది బాలికలున్న కళాశాలను నడుపుతున్నది.

విశ్వ విద్యాలయ గ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ బాలికల హాస్టల్‌కు శంకుస్థాపనం గావిస్తూ హైద్రాబాద్ మహిళా విద్యా సంఘ కృషిని ప్రశంసించారు. ప్రయివేటు విద్యాసంస్థల కృషివలననే భారతదేశంలో ఉన్నత విద్యావ్యాప్తి జరిగిందని ఆయనన్నారు.

ఈ కళాశాలలోనే గాక యితర కళాశాలలలో కూడ స్త్రీల హాస్టల్సును నెలకొల్పాలన్నారు. గ్రాంట్సు కమీషన్ నుండి కూడ ఆర్థిక సహాయం లభించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. గౌరవ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. నారాయణరావు కళాశాల పురోభివృద్ధిని సమీక్షించారు. ప్రిన్సిపాల్ కుమారి జి. వి. ఇందిర వందన సమర్పణం చేశారు. రంగారెడ్డి వజ్రోత్సవ సమితి తరపున శ్రీ అజాముద్దీన్ వందనాలర్పించారు.

వినోద కార్యక్రమంతో ఉత్సవం ముగిసింది.

మీ రేడియోను
హెచ్. ఎమ్. వి. అధునాతన ఫోర్‌స్పీడ్ రికార్డు ప్లేయర్‌తో రేడియోగ్రాంకు మార్చండి!
ధర: రు. 185-00 మాత్రమే.
అధునాతన గ్రామఫోన్ రికార్డులు ఎల్. పి. అండ్ ఇ. పి. వచ్చినవి.
అధికారము పొందిన డీలర్లు:
కాళిదాస్ రేడియోస్
సుల్తాన్‌బజార్, హైద్రాబాద్ (ఆం.ప్ర) ఫోన్: నెం: 4594.
కాళిదాస్ బి. పురోహిత్
6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: నెం: 74892.
B. A. P.

అమ్మకమునకు

దిగువ పేర్కొనబడిన వస్తువుల యొక్క విప్పబడిన సెకండ్‌హ్యాండ్ విడిభాగములను కొనుటకు 30.12.1960 సా॥ 3 గం॥ దిగువ సంతకము చేసినవారికి సీల్డు టెండర్లు పంపవలెను:

(ఎ) సుగర్ మెషినరీ మరియు ట్రాక్టర్ పార్టులు, (బి) ఇంజనీరింగ్ పరికరములు మరియు వ్యవసాయ పనిముట్లు, (సి) మోటార్లు, లారీల పార్టులు మరియు బేరింగులు, (డి) టైర్లు, ట్యూటరీలు పూర్తి వివరములు జాబితాలు పరిశీలనకై టెండరుదార్లకు యీ కార్యాలయంలో లభించును. టెండరు ప్రతి మెట్రిక్ టన్ యూనిట్ మరియు "ఉన్నది ఉన్నట్లు" పద్ధతిపైన ప్రతి వర్గము యొక్క పూర్తిలాట్ పేర్కొనవలెను. టెండరుదార్లు మా షక్కర్ నగర్‌లో వున్నట్టి వస్తువులను ఆఫీసువేళలలో తనిఖీ చేసుకోవచ్చును. టెండర్ల వెంటకోరబడిన డిపాజిట్ పైకము రు. 500/- నగదు లేక మామూలు బ్యాంకులో "గుడ్ ఫర్ పేమెంట్" అని సర్టిఫై చేసిన చెక్కుగాని జతపరుచవలెను. టెండరు నిబంధనల వివరములను యీ కార్యాలయమునుండి పొందవచ్చును. ఏ కారణముచూపక ఏ టెండరైన పూర్తిగాగాని లేక కొంత భాగముగాని అంగీకరించుట, నిరాకరించుట మరియు టెండరుదారు పేర్కొనిన ధర తక్కువఅని తలచినచో వారితో సంప్రదింపులు జరుపుటకు దిగువ సంతకము చేసినవారు హక్కు పొందియున్నారు.

పోస్టు బాక్స్ నెం. 117.
ఫతేమైదాన్ రోడ్,
హైద్రాబాద్ (ఆం. ప్ర)

సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్,
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

రేపే విడుదల!

ప్రతిమానవహృదయాన్ని కలచి కరగించువేసే కరుణరసాత్మక చిత్రం



ఈజిప్షియన్ టెలివిజన్ నాట్యాల తార లైలా లతీఫ్, నాట్యరాణి రాగిణి నృత్యాలతో...

ప్రభాత్ పాత్ హైద్రాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | రామా వరంగల్

ఆటలు: 2-45, 6-00, 9-30 గం॥

ప్రభాత్‌లో నూతనరేట్లు: 2/50, 2/- 1/50, 1/- 0 50. న పై

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and Pubished by N. Narotham Reddy MA.
for the Golkond Publication Limitd
At the Golkonda Printing Prees Hyderabad (A P.)

23-12-1960 శుక్రవారము నుండి విడుదల

బొంబాయి, ఢిల్లీ, కలకత్తా నగరములలో రికార్డుపొందిన ఉత్తమగాథాచిత్రము.

ఎస్. పి. ఫిలిమ్స్ :

జాలీనోట్

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ఒ. పి. నయ్యర్.

తా॥ దేవానంద్, మధుబాల, హెలెన్, మదన్‌పురి, బిపిన్‌గుప్త మరియు ఓంప్రకాష్:

దిల్‌షాద్ హైద్రాబాద్ శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30.

దీపక్ మహల్ హైద్రాబాద్ శుక్ర, శని, ఆదివారములు, 8 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.

మరియు రమేష్- నిజామాబాద్.

దీపక్ మహల్‌లో నూతన రేట్లు: రు. 3/-, 2-50, 2.0. 1-50, 1-0, 0-50 న- పై.

దిల్‌షాద్ & మినర్వాలలో నూతనరేట్లు: రు. 2-50, 2-0, 1-50, 1-00, 0-50 న. పై.

దిల్‌షాద్ & దీపక్ మహల్‌లలో ఉ॥ 11-0 గం॥ 1-0 గం॥ మధ్యన, ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

గమనిక: మినర్వా టాకీసులో మొదటి 3 రోజులు స్త్రీలకు ప్రత్యేకవసతిలేదు.
—యూనైటెడ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)